సన్న బియ్యం సంగతేంటి?

-లబ్ధిదారుల ఎదురుచూపు
-బియ్యం, గోధుమల పంపిణీలో అలసత్వం
-ఉగాదికైనా సన్న బియ్యం అందేనా?

ఎల్.బి.నగర్, మార్చి 3 ప్రభాతవార్త: ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు. 12 నెలలు గడుస్తున్న హామీలు అమలుకు నోచుకోకపోవడంతో లబ్ధిదారులు ప్రబోధి ఇవ్వమంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత సన్న బియ్యం పంపిణీ చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చింది. అయితే 2025 జనవరిలో సన్న బియ్యం పంపిణీ చేస్తామని ఇచ్చిన హామీ నేటికి అమలుకు నోచుకోవడం లేదు. రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేసే సన్న బియ్యం ప్రక్రియ ఎప్పుడు ప్రారంభం అవుతుందని లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారు. గత ఎన్నికలలో పోటాపోటీగా హామీలు ఇచ్చిన పార్టీలు అనంతరం వాటిని గాలికి వదిలేసారనే విమర్శలు వెలువెత్తుతున్నాయి. పేదవాడైనా సన్న బియ్యం తినాల్సిందేనని ఆర్భాటంగా ప్రకటన చేసిన ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడంలో ఎందుకు వెనకడుగు వేస్తోందని పలువురు ప్రశ్నిస్తున్నారు. జనవరి నెల నుంచే సన్న బియ్యం పంపిణీ ప్రక్రియ ప్రారంభిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిన రెండు నెలలు పూర్తయినప్పటికీ ఇచ్చిన హామీ అమలుకు నోచుకోవడం లేదు. అయితే తెలుగు నూతన సంవత్సరం ఉగాది పండుగ రోజు అయిన పేద ప్రజలకు సన్న బియ్యం తినే భాగ్యం కలుగుతుందా అని లబ్ధిదారులు కళ్ళల్లో వత్తులు వేసుకుని ఎదురు చూస్తున్నారు. సన్న బియ్యం పంపిణీ చేయడంలో ప్రభుత్వం ఎందుకు అలసత్వం వహిస్తుందో అని పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అసలు సన్న బియ్యం ఇస్తారా ఇవ్వరా పంపిణీ చేయడంలో ఎవరి వైఫల్యం ఉందనే విషయంపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కాగా ప్రస్తుతం ఇస్తున్న బియ్యం సరైన సమయంలో ఇవ్వడం లేదని పలువురు లబ్ధిదారులు లబోది ఇవ్వమంటున్నారు. గోధుమలు కూడా సరైన సమయానికి రేషన్ దుకాణాలలో పంపిణీ చేయడం లేదని లబ్ధిదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బియ్యం కోసం ఒకసారి గోధుమల కోసం మరోసారి రేషన్ దుకాణాల చుట్టూ ప్రదక్షణలు చేయాల్సి వస్తుందని లబ్ధిదారులు ఆందొళన చెందుతున్నారు. మేడ్చల్ జిల్లా పరిధిలోనే సివిల్ సప్లై అధికారుల నిర్లక్ష్యం కారణంగా బియ్యం, గోధుమల పంపిణీలో ఇబ్బందులు జరుగుతున్నాయని విమర్శలు కూడా వెల్లువెత్తుతున్నాయి. అసలు మేడ్చల్ జిల్లా గోదావరిలో గోధుమల స్ట్రాక్ నిల్వ ఉందా లేదా అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఇతర జిల్లాల్లో బియ్యం, గోధుమల పంపిణీ సక్రమంగా ఉన్నప్పటికీ కేవలం మేడ్చల్ జిల్లాలోనే ఎందుకు ఈ సమస్య తలెత్తుతుందని పలువురు ప్రశ్నిస్తున్నారు. అయితే సన్న బియ్యం గోధుమలతో పాటు ప్రభుత్వం నిత్యవసర సరుకులు కూడా పంపిణీ చేస్తామని ఇచ్చిన ఆమె ఎప్పుడు ఆచరణలోకి వస్తుందని లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైనా సివిల్ సప్లై ఉన్నతాధికారులు మేడ్చల్ జిల్లాలో జరగాల్సిన బియ్యం, గోధుమల పంపిణీకి సంబంధించి ప్రత్యేక దృష్టి సారించి లబ్ధిదారులకు సరైన సమయంలో సక్రమంగా అందే విధంగా చొరవ తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ప్రత్యేక అభివృద్ధి నిధులతో చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేయాలి

-పూర్తయిన పనులకు వెంటనే యూసీలు అందజేయాలి
-అధికారులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశం

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అనుదీప్‌దురిశెట్టి తదితరులు

హైదరాబాద్, మార్చి 3,ప్రభాతవార్త: జిల్లాలో ప్రత్యేక అభివృద్ధి నిధులతో నియోజకవర్గాల పరిధిలో చేపట్టిన పనులను నిర్దేశించిన సమయం లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ ఇంజనీరింగ్ శాఖల ఆధ్వర్యంలో ఎస్డిఎఫ్ నిధులతో చేపట్టిన పనుల పురోగతి, పెండింగ్ పనులపై కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో సిడిఎఫ్ పథకం కింద 268 పనులకు గాను 79 పనులు పూర్తి కాగా మరో 73 పనులు పురోగతిలో ఉన్నాయని, 10పనులు టెండర్ దశలో ఉన్నాయని, 48 పనులకు స్థల పరిశీలన చేసి ప్రతిపాదనలు చేసి సిద్ధంగా ఉంచాలని అలాగే మిగిలిన పనులు ఈనెలాఖరు వరకు పూర్తి చేయాలని సూచించారు. శాఖల వారీగా తెలంగాణ కోపరేటివ్ రూరల్ ఇరిగేషన్ కార్పొరేషన్ కు 187 పనులు, ఈడబ్ల్యూ ఐడిసి కి 17 పనులు, జిహెచ్ఎంసికి 25 పనులు, హెచ్ఎండబ్ల్యూఎస్‌కి 22 పనులు, అలాగే ఎస్‌పిడిసిఎల్‌కి 2 పనులు ఇవ్వడం జరిగిందని పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఎక్కడైనా ఏజెన్సీలు ఇబ్బంది పెడితే తదుపరి చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పనులు పూర్తి అయిన వాటికీ సంబందించిన యూటీలైజేషన్ సర్టిఫికెట్లు అందచేయాలని నిధుల మంజూరులో ఇబ్బంది ఉండదని సూచించారు. అదేవిధంగా ఎక్కడైనా స్థలం సమస్య, టెండర్ ప్రక్రియలో ఏమైనా ఇబ్బందులు ఉంటే నివేదిక రూపంలో అందచేయాలనీ కలెక్టర్ అధికారులను సూచించారు. తదుపరి జిల్లాలో నియోజకవర్గం అభివృద్ధి కార్యక్రమం (సిడిపి) పథకం కింద పెండింగ్ లో ఉన్న 231 పనులపై శాఖల వారీగా సమీక్షించి పనులన్నీ ప్రోగ్రెస్‌లోకి తేవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

రిలాక్స్ కావద్దు ..బాధ్యతగా పనిచేయాలి
-మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

పోస్టింగ్ ఆర్డర్ తీసుకున్న జూనియర్ అసిస్టెంట్‌లతో మేయర్ విజయలక్ష్మి ,అడిషనల్ కమిషనర్ వేణుగోపాల్ తదితరులు

హైదరాబాద్, మార్చి 3,ప్రభాతవార్త: ప్రభుత్వ ఉద్యోగం వచ్చిందని రిలాక్స్ కావద్దని, ప్రతి ఉద్యోగి బాధ్యతగా అంకితభావంతో పనిచేసి కార్పొరేషన్‌కు మంచి పేరు తీసుకురావాలని జిహెచ్ ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ కోరారు. ఈమేరకు సోమవారం జిహెచ్ఎంసిలో 174 మంది జూనియర్ అసిస్టెంట్లకు పోస్టింగ్ ఆర్డర్స్‌ను అందజేశారు. రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా గ్రూప్ 4 రిక్రూట్‌మెంట్‌లో భాగంగా జిహెచ్ఎంసికి కేటాయించిన అభ్యర్థుల్లో రిపోర్ట్ చేసిన 174 మంది జూనియర్ అసిస్టెంట్లకు జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్, జోనల్, సర్కిల్ కార్యాలయాలకు కేటాయిస్తూ పోస్టింగ్ ఆర్డర్లను అందించారు. ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మీ మాట్లాడుతూ... ఉద్యోగాలు పొందిన అభ్యర్థులందరికీ అభినందనలు తెలిపారు. ఇంత మందికి జీహెచ్ఎంసీలో ఉద్యోగాలు ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని క్రమశిక్షణతో పనిచేసి ప్రజలకు మంచి సేవలు అందించినప్పుడే ఆ ఉద్యోగికి గుర్తింపుతో పాటు మరింత ఉన్నతంగా రాణిస్తారని అన్నారు. ముఖ్యంగా నగరంలో హెల్త్, శానిటేషన్ నిర్వహణ బాగుండాలని, ఆ విషయంలో ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పరిపాలన విభాగం అడిషనల్ కమిషనర్ వేణుగోపాల్, జాయింట్ కమిషనర్ శ్రీనివాస్,ఏఎంసి జీవన్ కుమార్, ఉద్యోగాలు పొందిన అభ్యర్థులు,పాల్గొన్నారు.

రేపటి నుంచి ఇంటర్ పరీక్షలు
-పకడ్బందీ ఏర్పాట్లలో అధికారులు
-జిల్లాలో 244కేంద్రాలు.. 1,79,218మంది విద్యార్థులు

హైదరాబాద్, మార్చి 3,ప్రభాతవార్త: మార్చి 5 నుంచి 25వరకు ఇంటర్ పరీక్షలు జరగనున్న నేపథ్యంలో అధికారులు పకబ్దందీ ఏర్పాటు చేస్తున్నారు. ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ పరీక్షలను 244 కేంద్రాలలో నిర్వహిస్తున్నామని, పరీక్షలు రాసేందుకు ఫస్టఇయర్ విద్యార్థులు 85753 మంది, సెకండ్ ఇయర్ విద్యార్థులు 93465 మంది మొత్తంగా 1,79,218 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించే పరీక్షల నిర్వహణకు హైదరాబాద్ లో ట్రాఫిక్ దృష్ట్యా విద్యార్థులు ఉదయం 8గంటల వరకే కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.అలాగే విద్యార్థులు సమయానుకూలంగా పరీక్షా కేంద్రాలకు చేరే విధంగా ఆర్టీసీ బస్సులు నడపాలని అధికారులను ఆదేశించారు. నిరంతరం పరీక్ష కేంద్రాలలో విద్యుత్తు సరఫరా, త్రాగునీరు శానిటేషన్ సౌకర్యాలు అన్ని పరీక్ష కేంద్రాలలో వైద్య సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు తీసుకున్నారు.అలాగే కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. అలాగే చీఫ్ సూపర్డెంట్ కి తప్ప మిగతా వారికి మొబైల్ ఫోన్ అనుమతి లేదని అధికారులు పేర్కొంటున్నారు. పరీక్షల నిర్వహణ సమయంలో కేంద్రం వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని పరీక్షా కేంద్రాల ఉన్న ప్రాంతాలలో జిరాక్స్ సెంటర్లు మూసి వేయాలని సూచించారు. పరీక్ష కేంద్రాల్లోకి సంబంధిత అధికారిచే జారీ చేయబడిన ఐడి కార్డులు ఉంటేనే తప్ప ఇతరులను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించరాదని ఉన్నతాధికారులు సూచించారు. విద్యార్థులు ముందుగా హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకుని హాల్‌టికెట్‌లో ఉన్న క్యూఆర్ కోడ్ ద్వారా కేంద్రాల లొకేషన్ లను ముందుగా పరిశీలించుకోవాలని అన్నారు. ఏవైనా సందేహాలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 040 29700934 ద్వారా నివృతి కై సంప్రదించాలని అధికారులు సూచించారు.

అనుమానాస్పద స్థితిలో గృహిణి మృతి

మలక్ పేట ,మార్చి 3, ప్రభాతవార్త: అనుమానాస్పదస్థితిలో ఓ గృహిణి మృతి చెందిన సంఘటన చాదర్ ఘాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం మలక్ పేట జమునా టవర్స్ లో గత కొద్ది సంవత్సరాల నుంచి సింగం వినయ్, శిరీష లు నివాసం ఉంటున్నారు. వినయ్ తో 2017లో శిరీష కు వివాహం జరిగింది. వీరికి ఒక కూతురు కూడా ఉంది. శిరీష (32) ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో నర్సుగా పనిచేస్తుండగా, భర్త వినయ్ ఓ ప్రైవేట్ సంస్థలో పనిచేస్తున్నారు. కాగా శిరీష కు గుండెపోటు వచ్చిందని శిరీష మేనమామ మధుకర్ కు శిరీష స్నేహితురాలు సమాచారం ఇవ్వడం జరిగింది. కాగా మేనమామ మధుకర్ వచ్చేలోగా భర్త వినయ్ ఆమెను మలక్ పేట లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే శిరీష మృతి చెందినట్లు ఆస్పత్రి వర్గాలు తెలియజేశారు. దీంతో భర్త వినయ్ తన స్వంత ఊరు అయిన దోమల పెంటకు అంబులెన్స్ లో తీసుకెళ్తుండగా మలక్ పేట లోని జమున టవర్స్ లో శిరీష నివాసానికి చేరుకున్న మేనమామ మధుకర్ కు అనుమానం వచ్చి సంఘటన గురించి చాదర్ ఘాట్ పోలీసుల దృష్టికి తీసుకువచ్చా రు. వెంటనే పోలీసులు స్పందించి అంబులెన్స్ డ్రైవర్ కు ఫోన్ చేసి మృతదేహాన్ని వెనుకకు తీసుకురావాలని పోలీసులు చెప్పడంతో మతదేహాన్ని తీసుకొచ్చారు. మృతురాలు శిరీష మొఖం, మెడపై గాయాలు ఉండడంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.

శిరీషను కొట్టి చంపారు : బంధువుల ఆరోపణ భర్త వినయ్ శిరీషను కొట్టి చంపారని శిరీష బంధువులు ఆరోపిస్తున్నారు. శిరీష మీద ఎప్పుడు అనుమానం పెట్టుకొని ఇబ్బందులకు గురి చేసే వాడని, ఆమె ఎవరితోనైనా ఫోన్లో మాట్లాడిన అనుమాన పడి కొట్టేవాడని బంధువులు ఆరోపించారు.శిరీషకు తల్లిదండ్రులు లేరని చిన్నప్పుడే చనిపోయారని తెలిపారు శిరీష ఓ ప్రైవేట్ హాస్పిటల్లో పనిచేస్తుండగా వినయ్ పరిచయం అయడాని వివరించారు.

ఐటి కారిడార్ రోడ్డు ప్రమాదంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి

గచ్చిబౌలి, మార్చి 3 ప్రభాతవార్త : గచ్చిబౌలి ఐటి కారిడార్‌లో అర్ధరాత్రి రెండు ద్విచక్రవాహనాలు ఢీకొట్టుకోవడంతో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతిచెందగా, మరో వ్యక్తికి గాయాలయ్యాయి. రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం... మహబూబాబాద్ జిల్లా కొర్వి మండలం పెద్దగూడ తాండాకు చెందిన గుగులోత్ గోవింద్(29) ఉద్యోగం నిమిత్తం నగరానికి వచ్చాడు. గచ్చిబౌలి ఫైనాన్షియల్ డి స్ట్రిక్ట్ పరిధిలోని ఓ సాఫ్ట్‌వేర్ సంస్థలో ఉద్యోగం చేస్తూ టెలికాంనగర్ కాలనీలో నివాసం ఉంటున్నాడు. అదివారం అర్ధరాత్రి గోవింద్ తన ద్విచక్రవాహనం రాయల్ ఎన్‌ఫీల్డ్ మీద టెలికాంనగర్ నుంచి మాదాపూర్ వైపు వెళ్తున్నాడు. మార్గమద్యలో శిల్పా లేఅవుట్ ఫ్లైఓవర్ కింద తన ముందు రోడ్డుపై వెళ్తున్న హీరో ఫ్యాషన్ ద్విచక్రవాహనం ఒక్కసారిగా పక్కకు తిప్పడంతో గోవింద్ బైక్ అదుపుతప్పి రెండు వాహనాలు ఢీకొన్నాయి. ఫ్యాషన్ వాహనం మీద వినోద్ అనే వ్యక్తి తన భార్య జ్యోతితో కలిసి గౌలిదొడ్డి నుంచి కూకట్‌పల్లికి వెళ్తున్నాడు. వాహనాలు ఢీకొన్న సమయంలో ఎన్‌ఫీల్డ్ మీద ఉన్న గోవింద్ ఎగిరి పక్కనే ఉన్న సిమెంటు దిమ్మ మీద పడిపోయాడు. ప్రమాదంలో గాలికి తీవ్ర గాయామై రక్తస్రావం జరుగగా, 108లో గచ్చిబౌలిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందు తూ కొద్దిసేపటికే గోవింద్ మృతి చెందాడు. ఫ్యాషన్ వాహనం మీద ఉన్న వినోద్‌కు సైతం గాయాలు కాగా వెనుక కూర్చున్న అతని భార్య ప్రమాదం నుంచి క్షేమంగా బయటపడింది. ఈమేరకు పోలీసులు గోవింద్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు స్థానికంగా ఉన్న సిసి కెమెరాలను పరిశీలిస్తున్నారు.

హైదరాబాద్ వార్త

ఫోన్‌పే కొట్టు..టికెట్ పట్టు

-బస్సులో ఫోన్‌పే, గూగుల్‌పే లాంటి డిజిటల్ పేమెంట్స్
-గ్రేటర్ వ్యాప్తంగా అమలు చేస్తున్న ఆర్టీసి
-క్యూఆర్‌కోడ్ స్కానింగ్ చేసి టికెట్ తీసుకునే అవకాశం
-సంతోషం వ్యక్తం చేస్తున్న కండక్టర్లు, ప్రయాణికులు

హైదరాబాద్, మార్చి 3,ప్రభాతవార్త: బస్సుల్లో కండక్టర్, ప్రయాణికులకు మధ్య ఎక్కడ చూసిన చిల్లర గొడవలు నిత్యకృత్యమయ్యాయి. ఈ సమస్యను తీర్చేందుకు పూర్తిస్థాయి డిజిటల్ చెల్లింపుల ప్రక్రియను తెలంగాణ ఆర్టీసీ ప్రారంభించింది. సిటీ బస్సుల్లో యూపీఐ చెల్లింపులతో టికెట్ల జారీ చేసేవిధానం గ్రేటర్ ఆర్టీసీ ప్రయాణికులకు అందుబాటులోకి తెచ్చింది. గ్రేటర్‌లోని 25 బస్ డిపోలకు 6000 ఆటోమేటిక్ ఫెయిర్ కరెజ్లింగ్ సిస్టం (ఐ టిమ్స్)ను ఆర్టీసీ పంపిణీ చేసింది. దిల్‌షుఖ్‌నగర్, బండ్లగూడ డిపోల పరిధిలో ప్రయోగాత్మకంగా ఐటిమ్స్ పనితీరు పరిశీలించిన ఆర్టీసీ ఉన్నతాధికారులు యూపీఐ చెల్లింపులతో టికెట్ల జారీ ప్రక్రియ ప్రారంభించారు. ఇప్పటికే డిపోల వారిగా కండక్టర్లకు యుపిఐ చెల్లింపులు ఎలా తీసుకోవాలనే అంశాలపై అవగాహన కల్పించారు. సిటీ బస్సుల్లో క్యూ ఆర్ కోడ్ విధానంతో టికెట్లు జారీచేసే విధానం అందుబాటులోకి కావడంపై ప్రయాణికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. బస్సులో వెళ్లేటప్పుడు బిల్లక లేకపోవడం లాంటి సమస్యలు ఇక ఉండవని ప్రయాణికులు వెబుతున్నారు. ప్రజలు బహిరంగ మార్కెట్లలో ఎక్కడైనా 100 శాతం చెల్లింపులు గూగుల్, ఫోన్ పేల ద్వారా చెల్లింపులు చేస్తున్నారు. సిటీ బస్సుల్లో క్యూఆర్ కోడ్ చెల్లింపులతో టికెట్లు తీసుకునే అవకాశం కల్పించడంతో టికెట్ల జారీ మరింత సులభమవుతుందని ఆర్టీసీ అధికారులు తెలుపుతున్నారు. అయితే ప్రస్తుతం క్యూఆర్ కోడ్ టికెట్ల జారీ చేస్తునట్లు ఆర్టీసీ త్వరలో కార్డు చెల్లింపులతో కూడా టికెట్ల జారీ చేసేదిశగా చర్యలు తీసు కుంటుంది.

త్వరలో విద్యార్థులకు బస్‌పాస్‌కు యాప్..

గ్రేటర్ పరిధిలో 5లక్షల మందికి పైగా విద్యార్థులు వేర్వేరు కళాశాలల్లో చదువుతున్నారు. వీరంతా బస్‌పాస్ రెన్యూవల్ కోసం ప్రతినెలా వరుసలో ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ఈసమస్యను పరిష్కరించేందుకు టీజీఎస్ ఆర్టీసీ ప్రత్యేక యాప్‌ను ప్రవేశపెట్టే యోచనలో ఉంది. యాప్‌తో బస్ పాస్‌లు పొందే వెసులుబాటు కలగనుంది. తద్వారా పాస్‌ను కండక్టర్‌కు మొబైల్‌లోనే చూపించి ప్రయాణించొచ్చు.

మహిళలకు స్మార్ట్ కార్డ్..

ప్రస్తుతం టీజీఎస్ ఆర్టీసీలో 9వేలకు పైగా బస్సులు ఉన్నాయి. రోజూ సుమారు 55 లక్షల మంది ప్రయాణికులు ప్రయాణిస్తున్నారు. సిటీ, పల్లె బస్సుల్లో ప్రస్తుతం కండక్టర్లు సాధారణ టిమ్‌లు ఉపయోగించి టికెట్లు జారీ చేస్తున్నారు. వీటిల్లో కేవలం నగదుతోనే టికెట్లు జారీ చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మీ పథకాన్ని ప్రవేశ పెట్టాకా ఆర్టీసీ బస్సుల్లో మహిళా ప్రయాణికుల సంఖ్య బాగా పెరిగిపోయింది. వీరి ఆధార్ కార్డులు చూసి జీరో టికెట్లు జారీ చేస్తున్నారు. ఇకపై మహిళలకు ప్రభుత్వం స్మార్ట్ కార్డులు చేయనున్నట్లు తెలిసింది. ఇక నుంచి ఆ కార్డుల్ని స్వైప్ చేసి జీరో టికెట్ తీసుకోవాల్సి ఉంటుంది. ఇప్పుడున్న టిమ్స్ వల్ల బస్సులు సాయంత్రం డిపోకు వచ్చిన తర్వాత కానీ ఏ సర్వీసు నుంచి ఎంత ఆదాయం సమకూరిందన్న విషయం తెలీదు. కానీ ఐటిమ్స్ వల్ల బస్సు కదలికలు, సిబ్బంది పని తీరు, ఆదాయం తదితర విషయాలు స్పష్టంగా తెలుస్తాయి. దీంతో అధికారులు ఆ బస్సు కండక్టర్‌తో మాట్లాడి కారణం తెలుసుకుని ప్రయాణికుల సంఖ్య పెంచేందుకు సూచనలు, సలహాలు ఇవ్వొచ్చు.

ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి : జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి

హైదరాబాద్, మార్చి 3,ప్రభాతవార్త: ప్రజావాణిలో వచ్చిన విన్నపాలకు ప్రాధాన్యతనిచ్చి సమస్యలసత్వర పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి అధికారులకు ఆదేశించారు. జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి సమస్యల పరిష్కారం కోరుతూ వచ్చిన ప్రజల నుండి డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి లతో కలిసి కమీషనర్ నేరుగా అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... ప్రజావాణిలో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా ఆయా విభాగాల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, సమస్య పరిష్కారం పిమ్మట అర్జీదారునికి తెలియజేయాలని తెలిపారు. ఒకే సమస్య పై అర్జీదారులు పదే పదే ప్రజావాణికి తిరగకుండా త్వరితగతిన పరిష్కరించాలని.. సమస్య పరిష్కారం కానట్లైతే అందుకు గల కారణాలు తెలియజేయాలన్నారు. డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజావాణిలో వచ్చిన అర్జీల పరిష్కారంలో జాప్యం చేయరాదని ఎప్పటికప్పుడు పరిశీలించి సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 107 విన్నపాలు రాగా అందులో టౌన్ ప్లానింగ్ విభాగానికి 62, ట్యాక్స్ విభాగానికి 11, ఇంజనీరింగ్, శానిటేషన్ విభాగాలకు 7 చొప్పున, ఫైనాన్స్ విభాగానికి 4, యు.సి.డి, ల్యాండ్ అక్విజిషన్ విభాగాలకు రెండు చొప్పున, యు.బి.డి, అడ్మినిస్ట్రేషన్, హెల్త్, ఎలక్ట్రికల్, అడ్వర్టైజ్ మెంట్ విభాగాలకు ఒకటి చొప్పున ఫిర్యాదులు అందగా ఫోన్ ఇన్ ద్వారా 7 ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు శివ కుమార్ నాయుడు, వేణుగోపాల్, పంకజ, గీతా రాధిక, రఘు ప్రసాద్, వేణుగోపాల్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, సుభద్రదేవి, యాదగిరి రావు, సిసిపి శ్రీనివాస్, అడిషనల్ సి.సి.పి లు గంగాధర్, ప్రదీప్, వెంకన్న, చీఫ్ వెటర్నరీ అధికారి అబ్దుల్ వకీల్, రెవెన్యూ జె.సి మహేష్ కులకర్ణి రమణ ఆయా విభాగాల అధికారులు, పాల్గొన్నారు.

ప్రతి మెట్రోస్టేషన్‌లో సురక్షితంగా రోడ్డు దాటే పైవంతెనలు
-మెట్రో స్టేషన్ల నుండి వాణిజ్య సముదాయాలకు స్కైవాక్స్

హైదరాబాద్, మార్చి 3 ప్రభాతవార్త నగరంలో జటిలంగా ఉన్న ట్రాఫిక్ సమస్యలకు కొంతవరకు పరిష్కారంగా, వాతావరణ కాలుష్యాన్ని తగ్గించే విధంగా ప్రైవేట్ వాహనాలు సంఖ్యను తగ్గించడానికి ప్రజారవాణా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని సంకల్పించింది రాష్ట్ర ప్రభుత్వం. దీనిలో భాగంగా మెట్రో స్టేషన్ల నుండి వాటి సమీపంలో ఉండే వాణిజ్య, నివాస భవనాల సముదాయాలకు పైవంతెనల (స్కైవాక్స్) నిర్మాణాన్ని ప్రోత్సహించాలని హైదరాబాద్ మెట్రో రైల్ ఎండి ఎన్వీఎస్ రెడ్డి, హెచ్ఎండీఏ మెట్రోపాలిటన్ కమీషనర్ సర్ఫరాజ్ అహ్మద్ రెండు రోజుల క్రితం హెచ్ఎండిఏ స్వర్ణజయంతి భవన్ లో నిర్వహించిన కాంప్రెహెన్సివ్ మొబిలిటీ ప్రణాళికా సమావేశంలో సూత్రప్రాయంగా నిర్ణయించబడింది. ఇప్పటికే ఎల్ అండ్ టీ పంజాగుట్ట, హైటెక్ సిటీ, ఎర్రమంజిల్ మెట్రో స్టేషన్ల నుండి వారు అభివృద్ధి చేసే మాల్స్ కు పైవంతెనలు నిర్మించి మెట్రో ప్రయాణీకులు నేరుగా ఈ వాణిజ్య సముదాయాలకు చేరుకునే సౌలభ్యాన్ని కల్పించారు. అదే విధంగా జేబీఎస్, పెరేడ్ గ్రౌండ్ స్టేషన్‌లను కలుపుతూ ప్రయాణీకులు రోడ్డు దాటే అవసరం లేకుండా స్కైవాక్‌లు నిర్మించారు. రాయదుర్గ్ మెట్రో స్టేషన్ నుండి రహేజా మైండ్ స్పేస్ కాంప్లెక్స్‌లో 11 టవర్లలో నెలకొని ఉన్న అనేక అంతర్జాతీయ సంస్థలలో పనిచేస్తున్న వారు సులభంగా చేరుకునే విధంగా రహేజా ఒక అధునాతనమైన స్కైవాక్‌ని అనేక సౌకర్యాలతో నిర్మించారు.ఉప్పల్ మెట్రో స్టేషన్ ను ఉప్పల్ జంక్షన్ చుట్టూ ఉన్న అన్ని రస్తాలను కలిపే విధంగా హెచ్ఎండీఏ నిర్మించిన వలయాకారపు రోటరీ స్కైవాక్ మెట్రో ప్రయాణీకులకు, ఈ కూడలి రోడ్లు దాటే పాదచారులకు బాగా ఉపయోగపడుతోంది. వీటిని దృష్టిలో పెట్టుకుని మెట్రో స్టేషన్ల నుండి స్కైవాక్ నిర్మాణం పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నామని మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. దీనికి వివిధ రియల్ ఎస్టేట్ కంపెనీల నుండి ఇతర నివాస భవనాలు, వాణిజ్య సముదాయాల వారి నుండి మంచి స్పందన వస్తోందని ఆయన వెల్లడించారు. డాక్టర్ అంబేద్కర్ బాలానగర్ మెట్రో స్టేషన్ నుండి దాని సమీపంలో నిర్మాణంలో ఉన్న ఫీనిక్స్,ల్యాండ్ మార్క్ మాల్‌కు ఆ సంస్థ వారే స్కైవాక్ నిర్మిస్తున్నారు. అలాగే ఎల్‌బీనగర్ స్టేషన్ నుండి దాని సమీపంలో నిర్మాణంలో ఉన్న వాసవీ ఆనందనిలయం నివాస భవనాల సముదాయానికి వాసవీ గ్రూప్ వారు స్కైవాక్ నిర్మిస్తున్నారు. వాసవీ ఆనందనిలయం కాంప్లెక్స్ మొత్తం 25 ఎకరాలలో ఒక్కొక్క టవర్‌లోను 33 అంతస్తులతో మొత్తం 12 టవర్స్ నిర్మించబడుతున్నాయి. వాటిలో పెద్ద సంఖ్యలో నివసించబోతున్న అనేక కుటుంబాలకు ఈ స్కైవాక్ చక్కటి సౌకర్యం కల్పిస్తుంది. అదే విధంగా మరికొన్ని సంస్థలు నాగోల్, స్టేడియం, దుర్గం చెరువు, కూకట్‌పల్లి వంటి అనేక మెట్రో స్టేషన్ల నుండి ఈ తరహా స్కైవాక్‌లు నిర్మించడానికి తమతో చర్చలు జరుపుతున్నారని ఎల్ అండ్ టీ మెట్రో ఎండీ కెవీబీ రెడ్డి అన్నారు. ఎవరైనా ప్రైవేట్ సంస్థలు మెట్రో స్టేషన్ల నుండి ఇటువంటి స్కైవాక్ లు నిర్మించదలిస్తే వారు ఎల్ అండ్ టీ మెట్రో రైల్ మెట్రో రైల్ స్టేషన్ రిటైల్ అధికారి అయిన కె.వి.నాగేంద్రప్రసాద్‌ను ఫోన్ నెంబర్ 9900093820పై సంప్రదించవచ్చని ఆయన తెలిపారు. 69 కిలోమీటర

7న వెయ్యిమంది విద్యార్థునులచే తెలంగాణ జానపద నృత్యం

పోస్టర్ ఆవిష్కరిస్తున్న వేదకీర్తి, సరితసింగ్, దిశావైష్ణవ్, బ్లెస్సి, అనఘా, దీపక్‌సింగ్ తదితరులు

హైదరాబాద్,మార్చి 3,ప్రభాతవార్త: క్రివీ ఈషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 7న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్‌లోని కస్తూర్బా మహిళ డిగ్రీ పీజీ కాలేజీ ఆవరణలో వెయ్యి మంది విద్యార్థినులతో తెలంగాణ జానపద నృత్య కార్యక్రమాన్ని ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు వేద కీర్తి తెలిపారు.ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో సోమవారం మీడియా సమావేశంలో వేద కీర్తి మాట్లాడుతూ.. సేవ్ గర్ల్ చైల్డ్ అవగాహన కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులను మానసికంగా, శారీరకంగా దృఢ సంకల్పాన్ని నింపేందుకు గాను ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. వెయ్యి మంది విద్యార్థినులు ఏకకాలంలో తెలంగాణ జానపద ముత్యం చేస్తారని, ప్రపంచంలో ఇలాంటి ఫీటు ఎక్కడా లేదని అన్నారు. ప్రపంచ లిమ్ కా, హై రేంజ్ బుక్ ఆఫ్ రికార్డులో స్థానం సంపాదించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. అనంతరం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఫౌండేషన్ ప్రతినిధులు సరిత సింగ్, దిశా వైష్ణవ్, బ్లెస్సి, అనఘా, దీపక్ సింగ్‌తో కలిసి ఆవిష్కరించారు.

ఢిల్లీలో 18న జాతీయ బీసీ మహిళా సదస్సు

జాతీయ బిసి మహిళా సదస్సు పోస్టర్ ఆవిష్కరిస్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్, చిత్రంలో మట్ట జయంతి గౌడ్ తదితరులు

హైదరాబాద్, మార్చి 3 ప్రభాతవార్త

వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించాలని కోరుతూ జాతీయ ఓబీసీ మహిళా సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షురాలు మట్ట జయంతి గౌడ్ ఆధ్వర్యంలో ఈనెల 18, 19 తేదీల్లో ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలో జాతీయ బీసీ మహిళా సదస్సు ఏర్పాటు చేశారు. సదస్సు పోస్టర్‌ను సోమవారం కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆవిష్కరించారు. అనంతరం మీడియా సమావేశంలో మట్ట జయంతి గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, తంగెళ్లముడి నందగోపాల్, ఉదయ్ నేత తదితరులు మాట్లాడుతూ చట్ట సభలలో మహిళలకు కేటాయించిన 33 శాతంలో బీసీ మహిళలకు 50శాతం సబ్ కోటా కేటాయించాలని డిమాండ్ చేశారు. బీసీ మహిళా సబ్ కోటకు రాజ్యాంగ బద్ధంగా రక్షణ కల్పించాలన్నారు. దేశ వ్యాప్తంగా బీసీ కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. మహిళా బిల్లులో రాజకీయ రిజర్వేషన్లతో పాటు విద్యా, ఉద్యోగాలలో కూడా 50శాతం రిజర్వేషన్లను కల్పించాలని అన్నారు. మహిళల రక్షణ కోసం, సంక్షేమం కోసం మరిన్ని చట్టాలను తెవాలని కోరారు. కార్యక్రమంలో స్వప్న, రమ, శ్రీనివాస్, శ్రీను, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు

ఘనంగా నియో బిబిసి చిల్డ్రన్ ఆస్పత్రి వార్షిక వేడుకలు

నియో బిబిసి చిల్డ్రన్ హాస్పిటల్ వేడుకలను ప్రారంభిస్తున్న జస్టిస్ వివిఎస్.రావు, చిత్రంలో డాక్టర్ మంచుకొండ రంగయ్య తదితరులు

హైదరాబాద్, మార్చి 3 ప్రభాతవార్త

విద్యానగర్‌లోని నియో బిబిసి చిల్డ్రన్ హాస్పిటల్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హైకోర్టు రిటైర్డు న్యాయమూర్తి జస్టిస్ వివిఎస్ రావు,విశిష్ట అతిథులుగా మెడికల్ ఎడ్యుకేషన్ రిటైర్డు డైరెక్టర్ డాక్టర్ ఏవైచారి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ విఎం అబ్రహాంలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నియో బి బి సి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మంచుకొండ రంగయ్య మాట్లాడుతూ జంట నగరాలలో ఉచిత అంబులెన్స్ సౌకర్యం కల్పిస్తున్నామని,అతి తక్కువ ఖర్చులో కార్పొరేట్ స్థాయిలో వైద్య సహాయం ఈ ప్రాంత ప్రజలకు అందిస్తున్నామని చెప్పారు.నగరంలోని 100కు పైగా పీడియాట్రిక్ హాస్పిటల్‌లలో నియో బిబిసి హాస్పిటల్ ఒకటి ఆరోగ్యశ్రీ సదుపాయాన్ని కలిగి ఉందన్నారు. దీని ద్వారా పేద ప్రజలకు వైద్య సహాయం అందించగలుగుతున్నామని పేర్కొన్నారు.కాగా ఈ వేడుకల్లో సుమారు 150 మంది పీడియాట్రీషన్స్ పాల్గొనగా,ఇందులో 25 మంది సీనియర్ పీడియాట్రిక్ డాక్టర్లను గౌరవించుకున్నారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ టీం సభ్యులు డాక్టర్ బి.సురేష్, డాక్టర్ సి.సురేష్ కుమార్, డాక్టర్ మహేందర్‌రెడ్డి, డాక్టర్ శ్రీధర్,డాక్టర్ శ్రీరామ్,డాక్టర్ నరేందర్‌రావు,డాక్టర్ ప్రభాకర్‌రావు,డాక్టర్ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

బాగ్‌అంబర్‌పేటలో అభివృద్ధి పనులు ప్రారంభం

బాగ్‌అంబర్‌పేటలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

హైదరాబాద్, మార్చి 3 ప్రభాతవార్త

అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ సోమవారం బాగ్ అంబర్‌పేట డివిజన్‌లో అభివృద్ధి పనులను చేపట్టారు. డివిజన్ పరిధిలోని డిడికాలనీ, శ్రీ సాయి బాబా టెంపుల్ నుండి రామ కృష్ణ నగర్ సుమారు 40లక్షల వ్యయంతో చేపట్టిన బిటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. స్థానిక కార్పొరేటర్ బి.పద్మ, సంబంధిత అధికారులతో కలిసి ఆయన ఈ అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే డిడి కాలనీలో స్ట్రీట్ నెంబర్ 10 11 12 వెళ్లే రహదారిలో పర్యటించారు.స్థానిక కాలనీ సమస్యలను తెలుసుకున్నారు.గత కొన్ని రోజులుగా స్ట్రీట్ లైట్స్ సమస్య ఉందని స్థానికులు ఎమ్మెల్యే గారికి తెలియజేయడంతో తక్షణమే స్ట్రీట్ లైట్ సిబ్బంది,అసిస్టెంట్ ఇంజనీర్ సౌమ్యతో మాట్లాడి సమస్య పరిష్కారం కొరకు నూతన స్ట్రీట్ లైట్లు వెంటనే అమలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డిప్యూటీ జనరల్ మేనేజర్ విష్ణు వర్ధన్ రావు,అధికారి ప్రశాంతి,ఎలక్ట్రిసిటీ ఎఇ సౌమ్య, వర్క్ఇన్స్పెక్టర్ రవి,రమేష్, బిఆర్ఎస్ పార్టీ బాగ్‌అంబర్‌పేట్ డివిజన్ అధ్యక్షుడు చంద్ర మోహన్, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,మహిళా నాయకులు, స్థానిక కాలని ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

శివాలయం భూమిని కాపాడుకోవడం ప్రతి హిందువు బాధ్యత

- రాజేంద్రనగర్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్‌రెడ్డి

- కబ్జాకు గురవుతున్న భూమిని పరిశీలించిన బిజెపి నేతలు

నార్సింగి, మార్చి 3 ప్రభాతవార్త : పురాతన శివాలయం భూమిని కాపాడుకునేందుకు ప్రతీ హిందువు కదిలి రావాలని, ఇది మన బాధ్యత అని రాజేంద్రనగర్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్‌రెడ్డి పిలుపునిచ్చారు. గండిపేట మండలం గౌలిదొడ్డి సర్వే నెంబర్ 188.లో 18.ఎకరాల 30.గుంటల భూమి శివాలయంకు ఉండేదని స్థానికులు పేర్కొంటున్నారు. 1980.లో భూ యజమానులు 5.ఎకరాల భూమిని విడిచి పెడుతున్నామని చెప్పారని, ఆ తరువాత భూముల ధరలు పెరుగడంతో 2.ఎకరాలు వదులుతున్నామని, శివాలయం పేరుపై గిఫ్ట్ డీడ్ చేసినట్లు స్థానికులు తెలిపారు. ఇటీవల భూముల ధరలు విపరీతంగా పెరుగడంతో కొందరు బడాబాబుల కన్ను ఈ ఆలయ భూమిపై పడింది. దీంతో ఆలయ భూమిని కబ్జా చేయడం ప్రారంభించారు. స్థానికులు ఈ ఆలయ భూముల కబ్జాను అడ్డుకోవాలని కోరుతూ తోకల శ్రీనివాస్‌రెడ్డిని కోరారు. సోమవారం శ్రీనివాస్‌రెడ్డి గౌలిదొడ్డిలోని దేవాలయం వద్దకు వచ్చి కబ్జా అవుతున్న భూమిని సందర్శించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందువుల ప్రార్థనా స్థలాలైన దేవాలయాల భూములను కబ్జా చేస్తే హిందూ

గౌలిదొడ్డిలోని పురాతన శివాలయం భూమిని కబ్జా చేయడంను నిరసిస్తున్న బిజెపి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక ప్రజల దృశ్యం.

సమాజం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. మెజారిటీ ప్రజలైన హిందువులకు అండగా, ధర్మ రక్షణ కోసం బిజెపి అహరహమూ పోరాటం చేస్తుందన్నారు. హిందూ ధర్మం దేవాలయం కేంద్రంగానే విరాజిల్లుతుందని, ఆ దేవాలయాలకు సంబంధించిన భూమిని చెరబడితే ఊరుకునేది లేదని, కబ్జాదారులపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. ఈ ఆలయ భూమిని పరిరక్షించుకునేందుకు హిందూబంధువులంతా కలిసి రావాలని, బిజెపి ఎంతకైనా పోరాడి ఆలయ భూములను కబ్జా చెర నుంచి విడిపించి తీరుతుందని తోకల శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మున్సిపల్ బిజెపి అధ్యక్షులు మెండె నాగేష్, మాజీ అధ్యక్షులు చిక్కిరి బిక్షపతి, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

సబితారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

నార్సింగి, మార్చి 3 ప్రభాతవార్త : ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ప్రజలు విసిగిపోయారని మాజీ మంత్రి పట్లోళ్ల సబిత ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. సోమవారం బండ్లగూడ కార్పోరేషన్ బిఆర్ఎస్ అధ్యక్షులు ఆర్.నాగరాజు నాయకత్వంలో పలువురు కాంగ్రెస్ నాయకులు సబితారెడ్డి ఇంటి వద్ద బిఆర్ఎస్‌లో చేరారు. బిఆర్ఎస్‌లో చేరిన వారికి సబితారెడ్డితో పాటు రాజేంద్రనగర్ నియోజకర్గం బిజెపి ఇంచార్జి పి.కార్తిక్‌రెడ్డిలు గులాబి కండువలు కప్పి పార్టీలో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ పచ్చగా ఉండి, ప్రజలంతా సుభిక్షంగా ఉండే వారిని, కేవలం ఏడాదిన్నర కాలంలోనే పరిపాలన చేతగాక కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వ్యవస్థలను ధ్వంసం చేసిందని ఆరోపించారు. ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏడాదిన్నర అవుతున్నా వాటిని అమలు చేయలేక చెతికిల పడిపోయిందన్నారు. ప్రజలు కాంగ్రెస్ అంటేనే ఛీదరించుకుంటున్నారని, ఎప్పుడు ఎన్నికలు వచ్చిన కాంగ్రెస్‌కు ఓటుతో పోటు పొడిచేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజాగ్రహానికి గురికాక తప్పదని సబితారెడ్డి హెచ్చరించారు. మళ్లీ బిఆర్ఎస్ అధికారంలోక వస్తుందని, కేసీఆర్ సీఎం అయ్యి రాష్ట్రంను

కార్తీక్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్న బండ్లగూడ గ్రామం మాజీ ఉప సర్పంచ్ సుధాకర్‌గౌడ్ తదితరుల దృశ్యం.

గాడిలో పెడుతారని స్పష్టం చేశారు. ఇప్పటి నుంచి బిఆర్ఎస్ నాయకులంతా అప్రమత్తంగా ఉండాలని, భూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసుకోవాలని, నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ వారి ఇబ్బందులపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్‌లో చేరిన వారిలో బండ్లగూడ మాజీ ఉప సర్పంచ్ కాంగ్రెస్ నాయకులు సుధాకర్‌గౌడ్, హరికృష్ణగౌడ్, ఉదయ్‌గౌడ్, అనురాధ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ రవీందర్‌రెడ్డి, నాయకులు రాముడు యాదవ్, రవి కుమార్, శాంతి నాయక్, వీరేందర్, సాయి, చందు, పెంటయ్య యాదవ్, ఇస్మాయిల్, కీర్తికాంత్, మహేష్, జ్యోతి, మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలి : వెస్ట్‌జోన్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి

శేరిలింగంపల్లి,మార్చి 3 ప్రభాతవార్త

ప్రజాసమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనిస్తూ క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటామని శేరిలింగంపల్లి వెస్ట్‌జోన్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి అన్నారు. శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో సోమవారం ప్రజావాని కార్యక్రమాన్ని నిర్వహించారు. జోనల్ కార్యాలయంతో పాటు శేరిలింగంపల్లి, చందానగర్, యూసుఫ్‌గూడ,పటాన్‌చెరు, సర్కిళ్ల అధికారులు ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. కాగా ప్రజల నుంచి మొత్తం 22 వినతులు అధికారులకు అందాయి. ఇందులో జోనల్ కార్యాలయంలో 3,శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో 12, యూసఫ్‌గూడ సర్కిల్ కార్యాలయంలో 4, చందానగర్‌సర్కిల్ కార్యాలయంలో 3 చొప్పున వినతులు వచ్చాయి. ఇందులో పట్టణ ప్రణాళిక,పన్ను విభాగం, ఇంజనీరింగ్ విభాగాలకు సంబందించిన సమస్యలను ప్రజలు వినతి పత్రం రూపంలో అందించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా

జోనల్ కార్యాలయంలో ప్రజావాణిలో వినతులను పరిశీలిస్తున్న జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి

వాణిలో వచ్చిన వినతులపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అత్యంత ప్రాధాన్యతగా భావించి క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేపట్టి, యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని, ఆదేశించారు. అదే విధంగా చర్యలు తీసుకున్న తర్వాత తిరిగి ఆ వివరాలను ప్రజలకు నివేదించాలని జోనల్ కమిషనర్ సూచించారు. అదే విధంగా చందానగర్ సర్కిల్ కార్యాలయంలో డిప్యూటి కమిషనర్ మోహన్‌రెడ్డి ఆయా విభాగాల అధికారులతో ప్రజావాణిలో భాగంగా వినతులను స్వీకరించారు.

ముదిరాజ్‌లను బిసిడి నుంచి బిసి ఏ లోకి మార్చండి

అభివాదంచేస్తున్న చొప్పరిశంకర్, నారాయణ, సుధాకర్ ముదిరాజ్ తదితరులు

హైదరాబాద్, మార్చి 3,ప్రభాతవార్త: దశాబ్దాలకాలంగా విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో వెనుకబడిన ముదిరాజ్ ను బిసిడి నుంచి బిసిఏలోకి మార్చాలని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ సంఘాలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. సోమవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ముదిరాజ్ సంఘాల నేతలు చొప్పరి శంకర్ ముదిరాజ్, ఉప్పరి నారాయణ ముదిరాజ్‌లు మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో ఆత్యధికంగా ఉన్న ముదిరాజ్ కు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని, రెండు ఎంఎల్ సి స్థానాలు కేటాయించడంతోపాటు జనాలా దామాషా ప్రకారం ఆరు రాష్ట్ర స్థాయి చైర్మన్ పదవులు ఇవ్వాలన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వం ముదిరాజ్ ల ఆభివృద్ధిని పట్టించుకోలేదని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం ముదిరాజ్ ల కు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. అలాగే ఫిషరీస్ ఫెడరేషన్ కు వైస్ చైర్మన్ గా ముదిరాజ్ లకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లో 2 వేల గ్రామాల్లో ముదిరాజ్ లను సర్పంచ్ లుగా నిలిపి మద్దతు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు.ఈసమావేశంలో పి.సుధాకర్ ముదిరాజ్, శివ ముదిరాజ్, ఆశ్విని ముదిరాజ్, సాయి ముదిరాజ్, సలేంద్ర శివయ్య ముదిరాజ్, బొల్ల కరుణాకర్, రమణ, సంపత్, పిట్ల నగేశ్ తదితరులు పాల్గొన్నారు.

మసీదుల వద్ద సమస్యలు పరిష్కరించాలి : ఎమ్మెల్యే

సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్, మార్చి 3, ప్రభాతవార్త: ముషీరాబాద్ నియోజకవర్గంలోని మసీదుల వద్ద ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్ ఆదేశించారు. రంజాన్ మాసం పురస్కరించుకుని సోమవారం ముషీరాబాద్ పటాన్ బస్తీలోని ఏక్‌మినార్ మసీదులో మసీదు సభ్యులను కలసి అక్కడ సమస్యలపై చర్చించారు. రంజాన్ సందర్భంగా మసీదుల వద్ద ప్రశాంత వాతావరణం ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. డ్రైనేజి, మంచినీరు, ట్రాఫిక్ వంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో యువనేత ముఠా జైసింహ, స్థానిక డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీధర్‌రెడ్డి, ఆకుల అరుణ్‌కుమార్, మజీద్ సభ్యులు చాంద్, షాయద్‌బాయ్, జావిద్‌ఖాన్, పర్వేష్, మీడియా ఇన్‌చార్జి ముచ్చకుర్తి ప్రభాకర్, శివముదిరాజ్ పాల్గొన్నారు.

కుమారి లావణ్యను పరామర్శించిన బి.సి.కమిషన్ చైర్మన్

కుమారి లావణ్యను పరామర్శిస్తున్న రాష్ట్ర బి.సి.కమిషన్ చైర్మన్ జి.నిరంజన్,సభ్యులు

మైలార్‌దేవ్‌పల్లి,మార్చి 2 ప్రభాతవార్త : ఇబ్రహీంపట్నంలోని మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుచున్న గడ్డ లావణ్య మనస్థాపంతో నవంబరు నెల తొమ్మిదవ తేదీన భవనం మీద నుంచి దూకి ఆత్మహత్య చేసుకోవాలని ప్రయత్నించటంతో తీవ్ర గాయాల పాలైంది.లావణ్యకు తీవ్ర గాయాలు కావటంతో పాటు నడుము కూడ విరిగింది.కాగా రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ జి.నిరంజన్,సభ్యులు రాపోలు జయ ప్రకాష్, తిరుమల గిరి సురేందర్, రంగు బాల లక్ష్మీలు కలిసి సోమవారం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని లక్ష్మీగూడ వాంబే కాలనీలో ఉంటున్న లావణ్యను పరామర్శించారు.సంఘటన గురించి బాలిక లావణ్యను వారు అడిగి తెలుసుకున్నారు.బిసి కమిషన్ చైర్మన్ జి.నిరంజన్ లావణ్య ఆరోగ్య పరిస్థితి గురించి తల్లి దండ్రులను అడిగి కనుక్కొన్నారు.లావణ్య ఆరోగ్యం మెరుగు పడటానికి సమయం పడుతుందని లావణ్య తల్లిదండ్రులు జి.నిరంజన్‌కు తెలిపారు.రెసిడెన్సియల్ పాఠశాల ప్రిన్సిపాల్ కె.శ్రీలత పాఠశాల తరుపున లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని లావణ్య కుటుంబానికి అందించారు.ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ వెంకటేశ్వర్లు,డిప్యూటీ డిఎంహెచ్ఓ విజయలక్ష్మీ,బిసి వెల్ఫేర్ అధికారి కేశవ్ రామ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

మంచినీటి సరఫరా పెంచాలని జలమండలి ఎండికి వినతి

నార్సింగి, మార్చి 3 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలోని బైరాగిగూడ, శివసాయి నగర్ ప్రాంతంలో మంచినీటి సరఫరాను పెంచాలని కోరుతూ మాజీ కార్పోరేటర్ తలారి చంద్రశేఖర్, కాలనీ వాసులు జల మండలి ఎండి అశోక్‌రెడ్డికి వినతిపత్రంను ఇచ్చారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రజలు ఇళ్లలో వేసుకున్న బోర్లు ఎండిపోయాయని, జల మండలి నుంచి సరఫరా చేయాల్సిన నీరు పది రోజులకు ఒకసారి, చాలా సన్నని ధారలాగా వదులుతున్నారన్నారు. దీంతో ప్రజలు వాడుకునేందుకు, తాగేందుకు మంచినీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అసలే వేసవి కావడంతో నీటి వాడకం పెరిగిందని, ఈ సమయంలోనే ఎక్కువ నీరు సరఫరా చేయాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే మూడు నెలల కాలం పాటు కనీసం రెండు రోజులకు ఒకసారైనా మంచినీటిని సరఫరా చేసి, ప్రజల ప్రధాన సమస్యను పరిష్కరించాలని జల మండలి ఎండికి ఇచ్చిన వినతిపత్రంలో కోరామని వివరించారు. వెంటనే ఎండి అశోక్‌రెడ్డి స్పందిస్తూ జిఎంకు ఫోన్ చేసి నీటి ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారని మాజీ కార్పోరేటర్ చంద్రశేకర్ తెలిపారు.

కళామతల్లి ముద్దుబిడ్డ లక్ష్మణరేఖ ఫేమ్ డాక్టర్ నిట్టల గోపాలకృష్ణ

-ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పూర్వ ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం

చిక్కడపల్లి, మార్చి 3 ప్రభాతవార్త: కళామతల్లి ముద్దుబిడ్డ లక్ష్మణరేఖ ఫేమ్ డాక్టర్ నిట్టల గోపాలకృష్ణ అని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పూర్వ ప్రధాన కార్యదర్శి ఎల్‌వి.సుబ్రహ్మణ్యం అన్నారు. సోమవారం రాత్రి శ్రీభారతి ఫౌండేషన్, శ్రీ భారతి మ్యూజిక్ అకాడమి సంయుక్త ఆధ్వర్యంలో చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళావేంకట దీక్షితులు కళావేదికలో సరస్వతీ సమ్మాన్ పురస్కారగ్రహీత, నటుడు, లక్ష్మణరేఖ ఫేమ్ డాక్టర్ నిట్టల గోపాలకృష్ణకు 'గో స్వామి' బిరుదు ప్రదానం, గో గీత లఘుచిత్ర ప్రదర్శన కార్యక్రమం ఫౌండేషన్ వ్యవస్థాపకులు, గాయకుడు చింతలపాటి సురేశ్ ఆధ్వర్యంలో జరిగింది. తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ డాక్టర్ టి.గౌరీశంకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎల్‌వి.సుబ్రహ్మణ్యం హాజరై లక్ష్మణరేఖ గోపాలకృష్ణను సత్కరించి ప్రసంగించారు. కళారంగంలో దశాబ్దాలుగా విశేషంగా సేవలందించినమహానుభావులు అని అన్నారు.

డాక్టర్ నిట్టల గోపాలకృష్ణ 'గో స్వామి' బిరుదు ప్రదానం చేస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పూర్వ ప్రధాన కార్యదర్శి ఎల్‌వి.సుబ్రహ్మణ్యం

కార్యక్రమంలో వేదగిరి సంస్థాపకాచార్య డాక్టర్ మర్రి కృష్ణారెడ్డి, సేవ్‌ఫౌండేషన్(సహజ వ్యవసాయం) అధినేత విజయరామ్, యుగతులసి ఫౌండేషన్ చైర్మన్ కె.శివకుమార్, ఆదిశంకరాచార్య భక్త సమాజం వ్యవస్థాపకులు బ్రహ్మఎ పాశర్లపాటి శ్రీనివాస బంగారయ్య శర్మ, 'సాహత్యశ్రీ' బండారుపల్లి రామచంద్రరావు, మీనాక్షి గ్రూప్ ఆబాలగోపాలం వ్యవస్థాపకురాలు తనికెళ్ళ సూర్యమీనాక్షి పాల్గొన్నారు.

అక్రమంగా అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలి

సైఫాబాద్, మార్చి 3 ప్రభాతవార్త: ఛత్తీస్‌ఘడ్‌లో మూలవాసి బచావో మంచ్ మాజీ అధ్యక్షుడు రఘు ముదియానిని, గజేంద్ర, లక్ష్మణ్‌లను ఎన్ఐఏ పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక తీవ్రంగా ఖండించింది. గత నెల 27వ తేదీన రాయపూర్‌లో రఘును పోలీసులు అక్రమంగా అరెస్టు చేసిందని తక్షణమే వారిని విడుదల చేయాలని పౌర హక్కుల సంఘం డిమాండ్ చేసింది. సోమవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పౌర హక్కుల తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ఎన్.నారాయణరావు తదితరులు మాట్లాడుతూ ఛత్తీస్‌ఘడ్‌లో మానవ హక్కుల ఉల్లంఘన తీవ్రంగా కొనసాగుతున్నదని, ఆదివాసీలపైన, మావోయిస్టులపైన గత ఏడాది జనవరి నుంచి ఉధృతంగా మొదలైన ఎన్‌కౌంటర్ల పర్వం ఇప్పటికి నిరంతరంగా కొనసాగుతున్నదని, ఇప్పటికే 14 నెలల్లో కేంద్ర ప్రభుత్వం 434 మందిని పొట్టన పెట్టుకున్నదని ధ్వజమెత్తారు. ఆ రాష్ట్రంలో పోలీసుల క్యాంప్‌లు ఎత్తివేయాలని ప్రజాస్వామిక డిమాండ్‌తో ఆదివాసీలు సిలింగేరులో ప్రజాస్వామికంగా

సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్

ధర్నా 4 సంవత్సరాల నుంచి కొనసాగిస్తుంటే ధర్నాపైన పోలీసులు కాల్పులు జరపడంతో ఒక గర్భిణి స్త్రీ ప్రాణాలను కోల్పోయిందని, అనేక మంది గాయపడ్డారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. మూలవాసి బచావోపైన ఉన్న నిషేదాన్ని ఎత్తివేయాలని, అరెస్టు చేసిన వారిని తక్షణమే విడుదల చేయాలని, పోలీసుల క్యాంప్‌లను తీసివేయాలని, పర్యావరణాన్ని కాపాడాలని, ఆదివాసీ మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను నిలిపివేయాలని, ఆదివాసీలను, మావోయిస్టులను ఎన్‌కౌంటర్ చేయడం మానుకోవాలని వారు డిమాండ్ చేశారు.

జీవితంపై విరక్తితో వ్యక్తి ఆత్మహత్య -40రోజుల తరువాత వెలుగుచూసిన సంఘటన

గచ్చిబౌలి, మార్చి 3 ప్రభాతవార్త : ఒంటరి జీవితంపై విరక్తి చెందిన ఓ వ్యక్తి ర

వినికిడి సమస్యలపై అవగాహన కల్పించటమే వినికిడి దినోత్సవ లక్ష్యం

ముషీరాబాద్, భోలక్‌పూర్ యూపీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ మనోజ్‌రెడ్డి

వినికిడి సమస్యలపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ మనోజ్‌రెడ్డి

ముషీరాబాద్, మార్చి 3, ప్రభాతవార్త: వినికిడి సమస్యలపై అవగాహన కల్పించి, వినికిడి లోపాలను, సమస్యలను పరిష్కరించటమే ప్రపంచ వినికిడి దినోత్సవ ప్రధాన లక్ష్యమని ముషీరాబాద్, భోలక్‌పూర్ యూపీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ మనోజ్‌రెడ్డి అన్నారు. సోమవారం ప్రపంచ వినికిడి దినోత్సవం సందర్భంగా ముషీరాబాద్ యూపీహెచ్‌సీ సెంటర్‌లో వినికిడి సమస్యల నుండి ఎలా రక్షణ పొందవచ్చు అనే అంశంపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మనోజ్‌రెడ్డి మాట్లాడుతూ గుండె సమస్యలు, బీపీ, కొలెస్ట్రాల్ వంటి సమస్యలు వినికిడిపై ప్రభావం చూపుతాయని హెచ్చరించారు. శబ్ద కాలుష్యం వినికిడిపై ప్రభావం చూపకుండా బయటకు వెళ్లేటప్పుడు ఇయర్ ప్లగ్స్ ఉపయోగించాలని, హెడ్‌సెట్‌ను ఉపయోగించేటప్పుడు శబ్దం తక్కువ ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు. ధూమపానం అనేది అనేక ఆరోగ్య సమస్యలకు కారణమవుతుందని, అదే విధంగా ధూమపానం వల్ల వినికిడి కూడా ప్రభావితం అవుతుంది కాబట్టి ధూమపానంకు దూరంగా ఉండాలని సూచించారు. చెవికి కూడా రక్త ప్రసరణ అవసరం కాబట్టి క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తూ ఉండాలని, చెవుల పట్ల నిర్లక్ష్యంగా ఉండకూడదని, క్రమం తప్పకుండా చెవుల ఆరోగ్యాన్ని కూడా పరీక్షించుకుంటూ ఉండాలని, వినికిడి లోపం ఉన్నవారు హియరింగ్ ఎయిడ్స్ ధరిస్తే దానిని అధిగమించవచ్చునని వివరించారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ మెప్సిబా, ఏఎన్ఎంలు పద్మలత, విజయ, సునీత తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు అభినందనలు తెలిపిన హిందూ స్మశాన వాటిక ప్రతినిధులు

ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు అభినందనలు తెలుపుతున్న మారేడ్‌పల్లి హిందూ స్మశాన వాటిక కమిటీ ప్రతినిధులు

అడ్డగుట్ట,మార్చి 3ప్రభాతవార్త: స్మశాన వాటికలో ఆత్మీయుల, బంధువుల దహన సంస్కరణలు నిర్వహించుకోవడానికి ప్రజలకు సౌకర్యార్థం తన సొంత నిధులతో నిర్మించడం జరిగిందని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. మారేడ్‌పల్లిలోని హిందూ స్మశాన వాటికలో ఎమ్మెల్యే సొంత నిధులతో లక్ష రూపాయల వ్యయంతో షెడ్డును నిర్మించినందుకు సోమవారం హిందూ స్మశాన వాటిక అభివృద్ధి కమిటీ ప్రతినిధులు ఎమ్మెల్యే శ్రీగణేష్‌ను తుకారాంగేట్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. గత మూడు నెలల క్రితం హిందూ స్మశాన వాటికను ఎమ్మెల్యే సందర్శించి అక్కడ నెలకొన్న సమస్యలను తన దృష్టికి తీసుకురాగా తన సొంత నిధులతో షెడ్డు నిర్మించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.కార్యక్రమంలో హిందూ స్మశాన వాటిక కేర్‌టేకర్ సదానంద్, కమిటీ అధ్యక్షులు వెంకట స్వామి, ప్రతినిధులు లక్ష్మణ్, చిట్టిబాబు, రఘురామ్,నర్సింగ్,వేణుగోపాల్,డి.సత్యనారాయణలు పాల్గొన్నారు.

ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా వ్యాపారం జరుపుకోవాలి : ఎమ్మెల్యే శ్రీగణేష్

కంటోన్మెంట్,మార్చి 3 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుందన్న ఉద్దేశంతో ఫుట్‌పాత్‌లపై వెలిసిన తోపుడు బండ్లను తొలగించడంలో వారు వీధి జీవనాదారం దెబ్బతినకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. సోమవారం బోయిన్‌పల్లి డైమాండ్ పాయింట్ వద్ద ఎమ్మెల్యే శ్రీగణేష్ ట్రాఫిక్ ఏసిపి శంకర్ రాజు, కంటోన్మెంట్ బోర్డు సూపరిండెంట్ ఎం.దేవేందర్‌లతో కలిసి డైమాండ్ పాయింట్, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ పరిసర ప్రాంతాల్లో పర్యవేక్షించారు. ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలుగకుండా తమ తమ వ్యాపారాలను చేసుకోవాలని ఫుట్‌పాత్ వ్యాపారులకు సూచించారు. తోపుడు బండ్లు రోడ్డుపైకి రాకుండా ఉండాలని సూచించారు. అదే విధంగా పరిసర ప్రాంతాల్లో చెత్తా, చెదారం పడకుండా చూడాలని,ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. దీనికి సంబంధిత అధికారులు సానుకూలంగా స్పందించడంతో చిరు వ్యాపారులు ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఎల్ఆర్ఎస్ రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

హెల్ప్‌డెస్క్‌ను పరిశీలిసున్న కమీషనర్ వెంకటేశ్వర్‌నాయక్

దుండిగల్, మార్చి 3 ప్రభాతవార్త: ప్రభుత్వం ప్రకటించిన ఎల్ఆర్ఎస్ రాయితీని సద్వినియోగం చేసుకోవాలని దుండిగల్ పురపాలిక సంఘం కమీషనర్ వెంకటేశ్వర్‌నాయక్ తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎల్ఆర్ఎస్ హెల్ప్‌డెస్క్‌ను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అనాధికారిక లేఅవుట్లు, అనాధికారిక లేఅవుట్లలోని ప్లాట్లను క్రమబద్ధీకరించేందుకు 2020లో స్వీకరించిన ఎల్ఆర్ఎస్ ధరఖాస్తులను స్వీకరించారు. మార్చి 31లోగా ఎల్ఎఆర్ఎస్ ఫీజు మొత్తం చెల్లించి ప్రభుత్వం అందించే 25శాతం రాయితీని పొందాలని సూచించారు. ధరఖాస్తుదారులకు ఏవైనా సందేహాలు ఉంటే హెల్ప్‌డెస్క్‌లో వద్ద నివృత్తి చేసుకోగలరని తెలిపారు. కార్యక్రమంలో టిపివో, చైన్‌మెన్లు పాల్గొన్నారు.

మర్చి 9న జర్నలిస్టులకు ఉచిత వైద్య శిబిరం..

నిజాంపేట్, మార్చి 3, ప్రభాతవార్త : జర్నలిస్టుల కుటుంబాల ఆరోగ్య భద్రత కోసం రాందేవ్ రావు ఆస్పత్రి ఆధ్వర్యంలో చేయనున్న ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈ నెల 9న కూకట్ పల్లి వివేకానంద నగర్‌లోని ఆస్పత్రి ప్రాంగణంలో వైద్య శిబిరం జరుగుతుందన్నారు. నిత్యం ఉరుకుల పరుగుల జీవితంలో వార్త సేకరణల కోసం ఎన్నో ఒత్తిడిలకు గురవుతూ జర్నలిస్టులు అనారోగ్యాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముందస్తుగా వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా భవిష్యత్తులో వచ్చే అనారోగ్య సమస్యలను తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని రాందేవ్ రావు ఆస్పత్రి యాజమాన్యం జర్నలిస్టులతో పాటు వారి కుటుంబ సభ్యులకు కూడా ఉచితంగా వైద్య పరీక్షలను నిర్వహించడమే కాకుండా సంబంధిత డాక్టర్లతో పర్యవేక్షణ చేయించేందుకు ముందుకు వచ్చిందని తెలిపారు. మర్చి 9న ఆదివారం ఉదయం 6 గంటల నుంచి వైద్య పరీక్షలు జరుగుతాయని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని జర్నలిస్టులు అందరు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

న్యాయమైన విద్య, ఉచిత వైద్యం పేదలకు అందించాలి : హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

ముషీరాబాద్, మార్చి 3, ప్రభాతవార్త: న్యాయమైన విద్య, ఉచిత వైద్యం పేదలకు అందించాలని, అప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. సోమవారం బండారు వైష్ణవ్ 28వ జయంతి సందర్భంగా కవాడిగూడలోని రోటరి కాలనీ కమ్యూనిటీహాల్ నందు బండారు వైష్ణవ్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని దత్తాత్రేయ ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ యువతకు నైపుణ్యం, ఉపాధి కల్పన, ప్రజలకు ఉచిత విద్య, వైద్యం అందించటమే లక్ష్యంగా పెట్టుకున్న ప్రభుత్వాలు ప్రగతిని సాధిస్తాయని అన్నారు. రాజకీయ నాయకులు సమాజ సేవయే లక్ష్యంగా రాజకీయాలు చేయాలి తప్ప వ్యక్తిగత అభివృద్ధి కోసం రాజకీయాల్లోకి రావద్దని సూచించారు. కేంద్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాల ద్వారా యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి, వారికి ఎటువంటి పూచీకత్తు లేకుండా బ్యాంకు ఋణాలను అందించి, సామాన్యులు సైతం ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు చేయూతను అందించటం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, బండారు వైష్ణవ్ మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షురాలు బండారు విజయలక్ష్మి, కవాడిగూడ కార్పొరేటర్ రచనశ్రీ, ముషీరాబాద్ కార్పొరేటర్ సుప్రియానవీన్‌గౌడ్,

సమావేశంలో మాట్లాడుతున్న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్‌కుమార్, సికింద్రాబాద్ మహంకాళి జిల్లా బీజేపీ అధ్యక్షులు గుండగోని భరత్‌గౌడ్, ముషీరాబాద్ బీజేపీ కన్వీనర్ ఎం.రమేష్‌రాం, ఓబీసీ మోర్చా నగర అధ్యక్షులు సలంద్రి శ్రీనివాస్‌యాదవ్, బీజేపీ రాష్ట్ర నాయకులు వెంకటేష్, పరిమళకుమార్, డివిజన్ అధ్యక్షులు సలంద్రి దిలీప్‌యాదవ్, నగర నాయకులు మహేందర్‌బాబు, వినయ్‌కుమార్, ఏ.ప్రభాకర్ గంగపుత్ర, సురేష్‌ముదిరాజ్, బొల్ల రమేష్, రోటరీ కాలనీ బస్తీ అధ్యక్షులు బండారు యాదగిరి తదితరులు పాల్గొన్నారు. బస్తీవాసులు పెద్ద ఎత్తున పాల్గొని ఉచిత వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకుని, మందులు తీసుకున్నారు.

వినికిడి సమస్యలను తొలిదశలోనే గుర్తించాలి : వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ ఆర్‌వి కర్ణన్

సికింద్రాబాద్, మార్చి 3 ప్రభాతవార్త: ప్రాథమిక దశలో గుర్తిస్తే వినికిడి సమస్యలకు చికిత్స అందించవచ్చని తెలంగాణ రాష్ట్ర వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ అన్నారు. వరల్డ్ హియరింగ్ డే సందర్భాన్ని పురస్కరించుకొని మీనాక్షి వెంకట్ రామన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 40 మంది చిన్నారులకు వినికిడి యంత్రాలను అందజేశారు. సికింద్రాబాద్ లోని గాంధీ మెడికల్ కాలేజ్ ఆలూమ్ని భవనం, సెమినార్ హాల్లో సోమవారం జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మానవ శరీరంలో ఏదైనా అవయవం పని చేయనప్పుడే దాని విలువ తెలుస్తుందని ఆయన అన్నారు. పుట్టిన చిన్నారి శబ్దం విని దానిని గ్రహించకపోతే మాటలు కూడా రావని అందుకే శిశువుగా ఉన్నప్పుడే పిల్లలకు చికిత్స అందించాలని ఆయన తల్లిదండ్రులకు సూచించారు. ఎం.వి ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ జివి. సేతురామన్ మాట్లాడుతూ 2013లో సేవలు ప్రారంభించిన తమ ఫౌండేషన్ ఇప్పటివరకు రెండు లక్షల మంది చిన్నారులకు వినికిడి పరీక్షలు నిర్వహించిందని, 2700 మంది పిల్లలకు దాతల సహకారంతో వినికిడి యంత్రాలను సమకూర్చడం జరిగిందని అన్నారు. పద్మారావునగర్‌లోని తమ సిటీ సెంటర్లో పిల్లలకు వారి తల్లులకు స్పీచ్ తెరపీ పై శిక్షణ ఇస్తున్నామని, వినికిడి సమస్యలు ఉన్న పిల్లలను సమానంగా అన్ని అవకాశాలు కల్పించాలని తమ ఫౌండేషన్ లక్ష్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సిహెచ్ రాజకుమారి, ఈఎన్‌టి విభాగం హెచ్‌ఓడి డాక్టర్ భూపేందర్ సింగ్ రాథోడ్, దాత ఆదినారాయణ, ఎంవి ఫౌండేషన్ ట్రస్టీ వసంత సేతురామన్, డైరెక్టర్ డాక్టర్ రంగనాథ్, మురళి నటరాజన్, ప్రసాదరావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. తమ పిల్లలకు వినికిడి శక్తి పరీక్షలను నిర్వహించి, ఉచితంగా వినికిడి పరికరాలను అందజేసిన ఎం.వి ఫౌండేషన్‌కు వివిధ జిల్లా నుంచి వచ్చిన చిన్నారుల తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలిపారు.

పిల్లలకు వినికిడి వినికిడి యంత్రాలను అందజేస్తున్న దృశ్యం

మోండా డివిజన్ అభివృద్ధికి చర్యలు : కొంతం దీపిక

శివాజీ నగర్‌లో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న కార్పోరేటర్ కొంతం దీపిక తదితరులు

అడ్డగుట్ట,మార్చి 3 ప్రభాతవార్త: మోండా డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను త్వరిత గతిని పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామని మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక తెలిపారు. సోమవారం డివిజన్‌లోని శివాజీ నగర్, పెరుమాల్ టెంపుల్ పరిసర ప్రాంతాల్లో పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ సత్యమూర్తి, బిజెపి నాయకులు ప్రశాంత్ జైన్, సుభాష్, రఘు, నర్సింగ్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో మంచి నీటి సమస్య తలెత్తకుండా ఏర్పాట్లు

జవహర్ నగర్‌లో వాటర్ పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పోరేటర్ దేదిప్య విజయ్‌కుమార్.

యూసుఫ్‌గూడ, మార్చి 3, ప్రభాతవార్త : వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు తగిన విధంగా పైప్‌లైన్ పనులను ఏర్పాటు చేసి క్రమం తప్పకుండా మంచినీరు అందేలా చూస్తామని వెంగళరావు నగర్ కార్పోరేటర్ దేదిప్య విజయ్‌కుమార్ అన్నారు. సోమవారం డివిజన్ ఫరిధిలోని జవహర్‌నగర్ మజీదు గడ్డవద్ద రూ.50లక్షల వ్యయంతో జూబ్లిహిల్స్ శాసన సభ్యులు మాగంటి గోపినాథ్ ఆదేశాల మేరకు కార్పోరేటర్ పైప్‌లైన్ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని బస్తీల కాలనీలలో ప్రజలకు మంచి నీటి కష్టాలు తీర్చే విధంగా ఎప్పటికపుడు పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో విజయ్ ముదిరాజ్, శ్యామ్‌రావ్ ముదిరాజ్, రశీద్, సనవాజ్, సమ్మద్, ఇమ్రాన్, బబ్లు, పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే పద్మారావుగౌడ్

సికింద్రాబాద్, మార్చి 3 ప్రభాతవార్త: సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ముషీరాబాద్ మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం సోమవారం బౌద్ధనగర్ కమ్యూనిటీ హాల్‌లో జరిగింది. కార్యక్రమంలో సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని దాదాపు కోటీ 79 లక్షల రూపాయల విలువజేసే 179 కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను కార్పొరేటర్లు, అధికారులతో కలిసి పంపిణీ చేశారు. చెక్కుల పంపిణీ అనంతరం పద్మారావు గౌడ్ మీడియాతో మాట్లాడుతూ పేదలకు కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ వర ప్రసాదంగా నిలుస్తుందని అన్నారు. పేద ప్రజల పిల్లల పెళ్ళిళ్ళ ఖర్చు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొనే గత కెసిఆర్ ప్రభ్నుత్వ అద్భుతమైన కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్‌లతో పాటు ప్రభుత్వ పథకాల కోసం ఎవరూ లంచాలు చెల్లించవద్దని, సితాఫలమండీలోని తమ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. పలు అలవి కాని హామీలను ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు జరుపడంలో విఫలమైందని, ఇందుకోసం ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు. ప్రజలకు ఉపకరించే కార్యక్రమాలను చేపడతామని చెప్పారు. కార్పొరేటర్లు శైలజ, ప్రసన్న లక్ష్మీ, రాసురి సునీత, తాసిల్దార్ ప్రతాప్ సింగ్, పాల్గొన్నారు.

బోరబండ ఎస్‌హెచ్‌వో సురేందర్ బాబు..

యూసుఫ్‌గూడ, మార్చి 3 (ప్రభాతవార్త)ః బోరబండ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా మలికాపురం సురేందర్‌బాబు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. నగర సీపీ సిటీలో బదిలీల్లో భాగంగా పలువురుని బదిలీ చేశారు. బోరబండలో పనిచేస్తున్న వీరశేఖర్‌ను చార్మినార్ ట్రాఫిక్‌కు బదిలీ చేశారు. అక్కడ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న సురేందర్‌బాబును నగరంలో కీలకమైన బోరబండ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేయగా ఆయన సోమవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు.

జీహెచ్‌ఎంసీ డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌ను సత్కరించిన ఎమ్మెల్యే

జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్ విభాగ నూతన అధికారిని సత్కరిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

హైదరాబాద్, మార్చి 3, ప్రభాతవార్త: నల్లకుంట మరియు కాచిగూడ డివిజన్ జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్ విభాగ అధికారి డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే.ప్రవీణ్ కుమార్ ను అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ శాలువాతో సత్కరించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రవీణ్‌కుమార్ సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రవీణ్‌కుమార్‌కు అభినందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ ఈ.విజయ్‌కుమార్‌గౌడ్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మనీషా, వర్క్ ఇన్‌స్పెక్టర్ నరేందర్, దుర్గ పాల్గొన్నారు.

వినికిడి సమస్యలపై అవగహన పెంచుకోవాలి: మంత్రి కొండా సురేఖ

హైదరాబాద్,మార్చి 3,ప్రభాతవార్త: నేటి ఆధునిక యుగంలో పెరుగుతున్న శబ్ద కాలుష్యం వల్ల వినికిడి సమస్య లు పెరుగుతున్నాయని, ముక్యంగా చిన్నారుల్లో ఈ సమస్య పెరుగుతుందని పర్యావరణ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సోమవారం నగరంలోని మాఈఎన్‌టీ ఆసుపత్రిలో జరిగిన ప్రపంచ వినికిడి దినోత్సవ వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తల్లి తండ్రులు చిన్నారుల పట్ల అప్రమత్తం గా ఉండాల్సిన అవసరం ఉంది అన్నారు. చిన్నతనంలోనే అప్రమత్తం గా ఉంటే భవిష్యత్తులో వినికిడి సమస్యలను అధిగమించవచ్చని సూచించారు. ప్రభుత్వం పేదలకు సహాయం చేసే సంస్థలకు అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కె ఆర్ మేఘనాథ్ మాట్లాడుతూ వినికిడి లోపం, వినికిడి సమస్యలపై ప్రజల్లో అవగహన కల్పించడానికి మా ఈ ఎన్ టీ ఆసుపత్రి ప్రతి యేటా ప్రపంచ వినికిడి దినోత్సవన్నీ ఘనంగా నిర్వహిస్తుంది ఇప్పటివరకు 700 కాక్లియర్ ఇన్‌ప్లాంట్ చికిత్సలు విజయవంతంగా చేశామని అన్నారు చైర్మన్ సునీత జీ కుమార్ మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లోని నాలుగు వేల శిశువులకు ఉచిత వినికిడి పరీక్షలు నిర్వహించామన్నారు. పిల్లల్లో ముందుగానే వినికిడి సమస్యను గుర్తించడం ఉత్తమం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు సుజిత రెడ్డి, మురుజా, లక్షిత్, ప్రముఖ ఆడియా లజిస్ట్ వికాస్ నేతృత్వంలోని రీహాబిలిటేషన్ బృందం పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కొండా సురేఖ,మేఘనాథ్, సునీత జీకుమార్ తదితరులు

జిహెచ్‌కె అలాట్ మెంట్‌లో ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలి : ఉమా శంకర్

కంటోన్మెంట్,మార్చి 3 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గం వెస్ట్ మారేడ్‌పల్లిలో నివాసం ఉంటున్న అర్హులైన లబ్దిదారులకు ప్రభుత్వం నిర్మించిన డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లను వీలైనంత త్వరలో అలాట్ చేయాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు విజ్ఞప్తి చేశారు. సోమవారం బస్తీలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఉమా శంకర్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఓల్డ్ మారేడ్‌పల్లిలో 468 డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించగా మొదటి దఫాలో 256 మందికి ఫ్లాట్లు అలాట్ చేసింది. మిగిలిన 212 మందికి ఫ్లాట్ల కెటాయింపుల్లో అనేక అవకతవకలు జరిగాయని ఎమ్మెల్యే దృష్టికి రావడంతో వాటిపై సమగ్ర సర్వే జరిపి అర్హులైన లబ్దిదారులకు కెటాయిస్తామన్న ఆలోచిస్తుండగా కొందరు తమ బస్తీపై దుష్ప్రచారాలు చేయడంతో అర్హులైన లబ్ధిదారులకు ఫ్లాట్ల కెటాయింపు చేయడంలో, బస్తీలో పవర్‌బోర్‌వెల్స్‌కు విద్యుత్ బిల్లులు చెల్లించడం లేదని విద్యుత్ కట్ చేయడంతో ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రత్యేక చొరవ తీసుకున్నారని తెలిపారు. తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని స్థానికంగా నివాసం ఉంటున్న నిజమైన లబ్ధిదారులకు 2-బిహెచ్‌కేలో ఫ్లాట్లు అలాట్ చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో లబ్ధిదారులు శ్వేత, సునీత, యాదమ్మ, నాగులు పాల్గొన్నారు.

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మారేడ్‌పల్లి డబుల్‌బెడ్‌రూమ్ లబ్ధిదారులు

విద్యార్థులకు చదువుతోపాటు అన్నిరంగాలలో ప్రోత్సాహం అందించాలి

యూసుఫ్‌గూడ, మార్చి 3, ప్రభాతవార్త : విద్యార్థులకు చదువుతో పాటు వారిలో దాగిఉన్న ప్రతిభలను వెలికి తీసేవిధంగా పాఠశాలల్లో వైజ్ఞానిక ప్రదర్శనలు ఏర్పాటు చేయడం ఎంతో ఉపయోగకరమని టిఆర్ఎస్ఎమ్ఏ అధ్యక్షులు ఉమామహేశ్వరరావు అన్నారు. బోరబండ బంజార నగర్‌లో కవితా విద్యానికేతన్ హైస్కూల్‌లో భారత్‌దర్శన్ పేరుతో విద్యార్థులకు వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించారు.విద్యార్థులు ప్రదర్శించిన పలు నమూనాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నారు. వారి మేధాశక్తితో పలు అంశాలను పొందపరిచారు. పాఠశాలల్లో చదువుతో పాటు పండుగ పర్వదినాలు మన సాంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా అన్ని రకాల అంశాలను బోధించడం జరుగుతుందని పాఠశాల కరస్పాండెంట్ ఏ.మాధురి నర్సింహారావు అన్నారు. ఈకార్యక్రమంలో ఆర్ఎస్ఎమ్ఏ మాజీ అధ్యక్షులు కె.బాబురావు, ఉపాధ్యయులు ఎమ్‌డి అహ్మద్‌ఆలీ, స్వరూప రాణి, అమ్మాజి, శ్రీలతతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF HONORABLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, CUM IV AMM, MEDCHAL, MALKAJGIRI DISTRICT : AT: L.B.NAGAR
O.S. No. 31 of 2025

Between:
1.Rajya Lakshmi Sarangu W/o Late.Suresh Sarangu, Aged 42 years, Occ: House wife.
2.Varun Sarangu S/o Late.Suresh Sarangu, Aged 14 years, Occ:Student Plaintiffs no.2 is represented by their natural guardian and mother Rajya Lakshmi Sarangu W/o Late.Suresh Sarangu, Aged 42 years, Occ: House wife. All are R/O. Flat No.404, Brinda Heights, Swaroop Nagar, Uppal, Medchal- Malkajgiri District, Telangana. ...PLAINTIFFS
And
1. Tahsildar Uppal Mandal, Medchal Malkajgir District
2.All concerned ...DEFENDANTS

Whom so ever it may concerned, Whereas the Plaintiffs filed the above suit to declare him as Legal Heir of late. SURESH SARANGU SCHEDULE OF PROPERTY: All that the Flat No.404, in Fourth Floor, of 'BRINDA HEIGHTS', admeasuring 900 Sft., of Plinth area (including common areas) car parking, together with undivided share of land admeasuring 45.76 Sq.Yards., or 38.25 Sq.Mtrs., Out of total land admeasuring 1144.13 Sq.Yards., or 956.64 Sq.Mtrs., bearing Part of House No.4-123/E/A, on Part of Plot No.1, forming Part of Survey No.64, Situated at Swaroopnagar colony, Uppal Khalsa, under GHMC Uppal Circle, Uppal Mandal, medchal- malkajgiri district. Under S.R.O.Uppal and bounded by: NORTH: Owner's House. SOUTH: Neighbours' House. EAST : 40-0" Wide Road. WEST : Neighbours' House. BOUNDARIES FOR SEMI-FINISHED FLAT NO.404.IN FOURTH FLOOR: NORTH: Open to Sky. SOUTH: Open to Sky. EAST: Corridor & Open to Sky. WEST : Open to Sky. Anyone having any objection in declaring him as legal heir Late.Suresh Sarangumust appear either in person or through pleader with your defence if any on 07.03.2025 at 10:30 am on the above said date before the Hon'ble court, failing which the suit will be heard and determined ex-parte and Plaintiffs will be declared as Legal heir of Late.Suresh Sarangu.

(BY ORDER OF THE HON'BLE COURT)
(GAJULA SREENU)
Advocate
Office # 3-125/83/143, VIVEK NAGAR COLONY, BODUPPAL,MEDIPALLY(

వైకుంఠ యాదాద్రి వైభవం పుస్తకాల పంపిణీ

పుస్తకాలను పంపిణీ చేస్తున్న చౌకి రవికుమార్, బాబు శ్రీనివాస్ తదితరులు

మలక్ పేట ,మార్చి 3, ప్రభాతవార్త : మలక్ పేటలోని శ్రీ పోచమ్మ దేవాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో మలక్పేట ఉత్సవాల కమిటీ చైర్మన్ గ్రేటర్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బాబు శ్రీనివాసులు ఆధ్వర్యంలో వైకుంఠ యాదాద్రి వైభవం పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీరటి రాములు ముదిరాజ్, నీరటి భ్రమరాంబల పర్యవేక్షణలో ముద్రించిన వైకుంఠ యాదాద్రి వైభవం పుస్తకాలను ప్రజలకు అందజేయడం జరిగిందని వివరించారు . ఈ కార్యక్రమంలో నాయకులు చీపురు రాజారావు గౌడ్, లక్ష్మణ్, తమ్మిగోండ రాజు, పూజారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిస్కారానికి కృషి : లచ్చిరెడ్డి

ఎస్. కె.డి.నగర్ లో కాలనీవాసులతో సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి

వనస్థలిపురం మార్చి 3, ప్రభాతవార్త : బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఎస్ కే డి నగర్ లో కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి కాలనీలో పర్యటించారు.ఈ సందర్భంగా కాలనీలో చెత్త కుప్పలు పేరుకు పోతున్నాయని వాటిని తొలగించాలని, భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్,రోడ్లు మరియు పార్కులో చిల్డ్రన్స్ ఎక్విప్మెంట్స్,ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయించాలని కాలనీవాసులు కార్పొరేటర్ ని కొరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ....అతి త్వరలోనే కాలనీలోని ప్రతి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామని మరియు వెంటనే చెత్త కుప్పలు తొలగించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డిజిఎం రాజగోపాల్, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం ఎఈ రాజ్ కుమార్ మరియు కాలనీ ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి, సోమిరెడ్డి ,పార్టీ నాయకులు శ్రీధర్ రావు, మహేష్ గౌడ్ మరియు జిహెచ్ఎంసి శానిటేషన్ జవాన్ యాదయ్య,ఎస్ఎఫ్ఎ పురుషోత్త, వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ మరియు తదితరులు పాల్గొన్నారు.

గాయత్రీ నగర్ ఫేస్ 4.సంక్షేమ సంఘం ఏకగ్రీవం

నూతన కమిటీ సభ్యులతో కాలనీవాసులు

వనస్థలిపురం మార్చి3, ప్రభాతవార్త : బి.ఎన్. రెడ్డి.నగర్ డివిజన్ పరిధిలోని గాయత్రీ నగర్ బ్యాంక్ కాలనీ ఫేస్ 4. సంక్షేమ సంఘం ఏకగ్రీవంగా ఎన్నికైంది. సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా మనోజ్ గౌరిశెట్టి,ప్రధాన కార్యదర్శిగా రవికిరణ్ యజ్ఞమూర్తి, ఉపాధ్యక్షుడుగా సుధాకర్ బాలాంత్రపు, కోశాధికారిగా లక్ష్మి లక్కరాజు, సహాయ కార్యదర్శి గా వెంకటేష్ సాదుల,ఈ.సి.మెంబర్లు గా పసునూరి శ్రీనివాస్ రెడ్డి,ఇవటారి గిరీష్, సలహాదారులుగా రాచాల రామకృష్ణ గౌడ్,రాపోలు శ్రీని వాస్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మనోజ్ మాట్లాడుతూ గతంలో కాలనీలో భూగర్భ డ్రైనేజీ పైపులైన్లు, మంచినీటి సరఫరా, వీధిదీపాలు తదితర అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. త్వరలో ప్రజాప్రతినిధులు అధికారుల సహాయసహకారం తో రోడ్ల నిర్మాణం తో పాటు మిగిలిన అభివృద్ధి పనులు పూర్తి చేష్టసమన్నారు. తమ నియామకానికి సహకరించిన కాలనీవాసుల కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

స్వర్ణకారుల సంక్షేమ భవన నిర్మాణానికి శంకుస్థాపన

స్వర్ణకారుల భవన నిర్మాణ శంఖుస్థాపన కార్యక్రమంలో అరవింద్ రెడ్డి తదితరులు.

వనస్థలిపురం. మార్చి.3.ప్రభాతవార్త : బి ఏన్ రెడ్డి నగర్ డివిజన్ లోని సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీ లో వనస్థలిపురం స్వర్ణకారుల సంక్షేమ సంఘం వారు నూతనంగా నిర్మిస్తున్న భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం లో ముఖ్య అతిధిగా పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమం లో తీళిళీ పార్టీ సీనియర్ నాయకులు మాధవరం నర్సింగ్ రావు, సుమన్ గౌడ్, నక్క వెంకటస్వామి,రషీద్, చేపూరి శంకర్, బోయపల్లి శ్రీకాంత్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,కొంగరి నరేష్,సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, జనరల్ సెక్రటరీ నిట్టు కృష్ణ, వెంకటేశ్వరా కాలనీ అధ్యక్షులు కృష్ణ, పాపిరెడ్డి కాలనీ అధ్యక్షులు శ్రీశైలం వనస్థలిపురం స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు కన్నెకంటి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు కన్నెకంటి సాంబమూర్తి, ప్రధాన కార్యదర్శి ముప్పవరం నర్సింహా చారి , సహాయ కార్యదర్శి మారోజు బ్రహ్మచారి, కోశాధికారి మిట్టపల్లిసాయికుమార్ , ప్రచార కార్యదర్శిలు బాణాల కిషన్ , రామచంద్రోజు ప్రవీణ్ చారి, కార్యవర్గ సభ్యులు:చెన్నోజు సుభాష్,మేడోజు నవీన్ చారి, పిన్నోజు మల్లేష్ చారి, చింతలచెర్వు సందీప్ చారి, తుడిమిల్ల కుషకుమార్, సలహాదారులు: కొండపర్తి గిరిబాబు, చెన్నోజు శ్రీహరి చారి. సభ్యులు లక్మినారాయణ, భద్ర, భూషణ్ చారి, మహేష్ చారి రవిచారి తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలి : కార్పొరేటర్

ఎంటమాలజి సిబ్బందికి సూచనలు చేస్తున్న కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్రెడ్డి

సైదాబాద్, మార్చి 3 ప్రభాతవార్త: దోమల నివారణకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్రెడ్డి అన్నారు. డివిజన్ వార్డు కార్యాలయంలో ఎంటమాలజి సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలో డోర్ టు డోర్ యాంటీ లార్వా ఆపరేషన్ నిర్వహించాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని, మందును పిచికారి చేయాలని, సరూర్నగర్ చెరువులో గుర్రపు డెక్క రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించా రు. కార్యక్రమంలో ఎంటమాలజి ఎఇ మనెమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

హబ్సిగూడలో కొత్త గ్రంథాలయం ఏర్పాటు : ఎంపి ఈటల

ఉప్పల్, మార్చి 3 ప్రభాతవార్త : హబ్సిగూడ గాంధీ గిరిజన బస్తీలో సిఎస్ఆర్ నిధులతో చేపట్టిన కొత్త గ్రంథాలయాన్ని సోమవారం మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిలు ప్రారంభించారు. స్థానిక కార్పొరేటర్ కక్కిరేణి చేతన సహకారంతో ఏర్పాటు చేసిన ఈ గ్రంథాలయంలో అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉంచునున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా గ్రంథాలయాలను కూడా అధునీకరించాలని సూచించారు. రూ.లక్ష 60వేలతో పుస్తకాలు, ఇతర వస్తువులు ఏర్పాటు చేశారని, మరో రూ.20 లక్షలు ఇవ్వాలని నిర్వహకులను కోరారు. గిరిజనులు ఉండే ప్రాంతంలో కొత్తగా మరిన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాలు సామాజిక విజ్ఞాన కేంద్రాలుగా తీర్చిదిద్దాలని సూచించారు. కమ్యూనిటిహాల్లో కొందరు రాజకీయ పార్టీ నేతలు దందాలు చేస్తున్నారని, తాను స్వయంగా పలు చోట్ల పోలీసుల సహాయంతో ఖాళీ చేయించానని తెలిపారు. ప్రైవేటు వ్యక్తులు తిరిగి కమ్యూనిటిహాల్స్లో దందాలు చేస్తే కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు గాంధీ గిరిజనబస్తీలో బెల్టు షాపులు అరికట్టాలని, మద్యం దందా సాగుతుందని ఎంపి, ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. కమ్యూనిటిహాల్స్ అద్దె వ్యాపారాలు చేస్తున్నారని ఫిర్యాదు చేయడంతో ఎంపి ఈటల

హబ్సిగూడలో గ్రంథాలయాన్ని ప్రారంభిస్తున్న మల్కాజిగిరి ఎంపి ఈటల, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ చేతన తదితరులు

రాజేందర్ వెంటనే ఒయు సిఐకి ఫోన్ చేసి సమస్య వివరించారు. గాంధీ గిరిజనబస్తీలో పేదల జోలికి వచ్చే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ఈ సందర్భంగా స్థానికులతో పలు అంశాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్రెడ్డి, గోవర్ధన్నాయక్, బిఆర్ఎస్ సీనియర్ నేతలు పసుల ప్రభాకర్రెడ్డి, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, కాలేరు జైనవీన్, వీరేందర్, గణేష్, కిషోర్, శ్రీనివాస్, నిరంజన్చారి, బిజెపి సీనియర్ నేతలు సంజయ్పటేల్, ఎన్.సుమన్రావు, చెల్లోజు ఎల్లాచారి, ప్రవీణ్, బండి పద్మ, జి.రవీందర్రెడ్డి, గడ్డం సాయికిరణ్, బి.రఘుపతిగౌడ్, బానోతు పడితియానాయక్, రాజునాయక్, రమేష్నాయక్; సురేష్, కట్ట భాస్కర్, హరిబాబు, శంకర్, పి.హనుమంతరావు, సుధాకర్, సుదర్శన్రెడ్డి, గీత, స్రవంతి, వెరిక్స్ ప్రతినిధులు ప్రవీణ్ సంద్రీ, సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలంటూ చంపాపేటలో దివ్యాంగుల ఆందోళన

సైదాబాద్, మార్చి 3 ప్రభాతవార్త: చంపాపేట రెడ్డి కాలనీలోని ప్రభుత్వ బాలుర దివ్యాంగుల సదనంలోని సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సదనంలోని దివ్యాంగులు సోమవారం పూల నాగరాజు ఆధ్వర్యంలో ఆందోళనకు దిగారు. సదనంలోని దివ్యాంగులకు ప్రభుత్వ ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించాలని, అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు పద్ధతిన తమకు ఉద్యోగాలు కల్పించాలని, సదనాన్ని దివ్యాంగులకు అనువుగా ఉండే విధంగా తీర్చిదిద్దాలని వారు డిమాండ్ చేశారు. సదనంలోని విధ్యార్థులకు గత రెండు సంవత్సరాలుగా బెడ్షీట్లు, నోటుబుక్స్, కాస్మోటిక్ చార్జీలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గీజర్లు మంజూరైనా వాటిని ఇప్పటి వరకు ఏర్పాటు చేయలేదన్నారు. సదనంలో దివ్యాంగులకు కావాల్సిన మౌళిక సదుపాయాలు కూడా లేవని, అపరిశుభ్రత తాండవిస్తోందని, మెను ప్రకారం ఆహారం పెట్టడం లేదని వాపోయారు. దివ్యాంగుల ఆందోళన గురించి తెలుసుకున్న రంగారెడ్డి జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారి సంధ్యారాణి సదనానికి వచ్చి ఆందోళన చేస్తున్న వారికి నచ్చచెప్పడానికి ప్రయత్నించినా వారు వినలేదు. సంక్షేమ శాఖ డైరెక్టర్ శైలజతో మాట్లాడి సమస్యల పరి

ఆందోళన చేస్తున్న ప్రభుత్వ బాలుర సదనంలోని దివ్యాంగులు

ష్కారానికి కృషి చేస్తానని విధ్యార్థులకు హామీ ఇచ్చారు. మార్చి 20 వరకు సమస్యలను పరిష్కరిస్తామని రాతపూర్వకంగా అధికారిణి సంధ్యారాణి హామీ ఇవ్వడంతో ఆందోళన చేస్తున్న వారు కొంత మేర శాంతించారు. చంపాపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ సామ రమణారెడ్డి సదనానికి చేరుకుని విధ్యార్థులను సముదాయించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి సభ్యులు అందె రాంబాబు, రాంచందర్, నర్సింహా, రాజు, అంజి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటం

కుషాయిగూడ, మార్చు 2, ప్రభాతవార్త : యువత రాజకీయాలకు ఆకర్షితులు కావాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జాతీయ ఉపాధ్యక్షుడు వలి ఉల్లా ఖాద్రీ అన్నారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సమావేశం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఈసీఐఎల్ లోని లయన్స్ క్లబ్ హాల్ లో జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు వలి ఉల్లా ఖాద్రీ మాట్లాడుతూ నేటి యువత రాజకీయాలకు రావాలని అన్నారు. ప్రస్తుతం దేశంలో కులాలు, మతాలు, ప్రాంతాల పేరుతో విభజన రాజకీయాలకు తెరలేపుతున్నారు. ఈ తరుణంలో యువత కులాలు మతాలకు అతీతంగా ఐక్యమత్యంగా ఉండాలన్నారు. చెడు రాజకీయాలను, ధన రాజకీయాలను భూస్థాపితం చేస్తూ సమసమాజ స్థాపన కోసం కృషిచేయాలన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామంటూ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో హామీ ఇచ్చిందన్నారు. ఏడాదిలో 55,143 ఉద్యోగాలను మాత్రమే రేవంత్ ప్రభుత్వం భర్తీ చేసిందని, రాష్ట్రంలో 1,91,126 పోస్టులు ఖాళీగా ఉన్నాయని పీఆర్సీ కమిటీ నివేదిక ఇచ్చిందన్నారు. తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ పాలనలో 1.32 లక్షల ఉద్యోగాలను భర్తీ చేశామని గత ప్రభుత్వం ప్రకటించింది. కానీ 40 వేల ఉద్యోగాల భర్తీకి మాత్రమే నోటిఫికేషన్లు విడుదలయ్యాయన్నారు. అటు కేంద్రంలో బీజేపీ...రాష్ట్రంలో గతంలో బీఆర్ఎస్, ఇప్పుడు

ఈసీఐఎల్ లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదన్నారు. హామీలను అమలు చేయాలని ప్రశ్నించే నిరుద్యోగులపై బీఆర్ఎస్ తరహాలోనే నిర్బంధాన్ని ప్రయోగించడాన్ని మానుకోవాలి లేదంటే యువత ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని అన్నారు.ఈ సెమినార్ లో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ కునుకుంట్ల శంకర్, లింగం రవి, వెంకటేశ్వర్లు, నాన బాల రామకృష్ణ, టి.సత్య ప్రసాద్, శ్రీమాన్, బిజ్జ శ్రీనివాసులు, యుగంధర్,...రాష్ట్ర సమితి సబ్యులు ఆర్.బాలకృష్ణ, ఎల్లంకి మహేష్, శ్రీనాథ్ రెడ్డి, మొగిలి లక్ష్మణ్, సురేందర్, షేక్ మహమూద్, రాజ్ కుమార్, శివకుమార్, చంద్రశేఖర్, చిరంజీవి, మానస్ కుమార్, మార్కపూరి సూర్య, మస్క సుధీర్లతో పాటు 25జిల్లాల నుండి సబ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలకులు ఇస్తామన్న తులం బంగారాన్ని మహిళలు అడుగుతున్నారు : సబితా ఇంద్రారెడ్డి

సరూర్నగర్, మార్చి 3 ప్రభాతవార్త: ఎన్నికలకు ముందు అధికారంలోకి వస్తే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు ఇస్తామన్న తులం బంగారం హామీపై ప్రభుత్వం ప్రకటన చేయాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు. జిల్లెలగూడ ఆర్సిఐ రోడ్డులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్కు చెందిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సబితారెడ్డి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. అయితే చెక్కులను అందుకున్న పలువురు మహిళలు తులం బంగారం విషయాన్ని గుర్తు చేయగా ఆమె స్పందించారు. గత ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన తులం బంగారం హామీని ప్రజలు మరువలేదనీ కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేస్తున్న ప్రతి సారి తులం బంగారాన్ని ప్రస్తావిస్తున్నారని ఆమె అన్నారు. దీనికి ప్రభుత్వమే సమాధానం ఇవ్వాలని ఆమె పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయని అసమర్థ పాలన కాంగ్రెస్ది అని ఆమె ఎద్దేవా చేశారు. హామీలను అమలు చేయడంలో సిఎం రేవంత్రెడ్డి విఫలమయ్యారని ఆమె ఆరోపించారు. ఈ కార్యక్ర

సబితారెడ్డి చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందుకుంటున్న మహిళలు

మంలో భాగ్యనగర్ సొసైటీ చైర్మన్ మర్రి నర్సింహారెడ్డి, మాజీ కార్పొరేటర్లు ఏనుగు రాంరెడ్డి, సూర్జగంటి అర్జున్, అర్కల భూపాల్రెడ్డి, ఎనుగుల అనిల్ యాదవ్, మాజీ ఎంపిటిసి సంరెడ్డి వెంకట్రెడ్డి, సిద్దాల లావణ్య బీరప్ప, నాయకులు భీమిడి జంగారెడ్డి, వంగేటి లక్ష్మారెడ్డి, అర్కల కామేష్రెడ్డి, ఎం.ఎ.రజాక్, సిద్దాల పెద్ద బీరప్ప, జెనిగె శ్రీనివాస్ యాదవ్, పోరెడ్డి ప్రభాకర్రెడ్డి, జూకంటి సురేష్ గౌడ్, అరవింద్గౌడ్, కోటగిరి జంగయ్య, జమాల్పూర్ సునీత బాలరాజ్, పంతంగి మాధవి వెంకటేశ్వరరావు, గీతలతో పాటు పలువురు పాల్గొన్నారు.

రెవెన్యూ అధికారులు ధ్వంధ వైఖరిని విడనాడాలి: సీపీఐ

హయత్నగర్, మార్చి 3 ప్రభాతవార్త: ప్రభుత్వ నిబంధనలు పేదలకేనా... పెద్దలు తప్పుచేస్తే శిక్షలు ఉండవా అని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్రాచారి ప్రశ్నించారు. హయత్నగర్ మండల పరిధి ముదిరాజ్ కాలనీలోని అసైన్డ్ భూములను సీపీఐ ఎల్.బి.నగర్ కన్వీనర్ సామిడి శేఖర్రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు సోమవారం సందర్శించారు. ఈసందర్భంగా రవీంద్రాచారి మాట్లాడుతూ... అన్మగల్ హయత్నగర్ రెవెన్యూ పరిధిలోని 25 సర్వేనెంబరులో 75 ఎకరాల భూమిని పేదలకు అసైన్డ్ చేసినట్లు తెలిపారు. రైతులు ఆర్థిక అవసరాల నేపథ్యంలో 40 నుంచి 70 గజాలుగా విభజించి విక్రయాలు చేశారని తెలిపారు. సదరు ప్లాట్ల కొనుగోలు దారులను అధికారులు పొసిషన్లోకి వెళ్లనీయడం లేదన్నారు. అదే సర్వేనెంబరులో పెద్దలు కబ్జాలుచేసి ఇళ్లను నిర్మించుకుంటే పట్టించుకోని అధికారులు పేదలపై ప్రతాపాన్ని చూపడం ఏమిటన్నారు. రెవెన్యూ అధికారులు అందరి పట్ల ఒకేవిధంగా వ్యవహరించాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. హెచ్ఎండీఏకు అప్పగించిన భూమిని రద్దుచేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఈ నేపథ్యంలో ప్లాట్లు కొనుగోలు చేసిన వారిని పొసెషన్కు అనుమతివ్వాలన్నారు. లేనిపక్షంలో రెవెన్యూ అధికారుల ధ్వంధ వైఖరిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు బాత రాజు నర్సింహ, రమావత్ సక్రునాయక్, శ్రీదేవి, శోభన్, అరుణ్ పాల్గొన్నారు.

అసైన్డ్ భూములను పరిశీలిస్తున్న సీపీఐ నాయకులు

లేఔట్ క్రమబద్ధీకరణ పథకాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోండి

సమావేశం నిర్వహిస్తున్న మీర్పేట్ కమిషనర్ జ్ఞానేశ్వర్

సరూర్నగర్, మార్చి 3 ప్రభాతవార్త: లేఔట్ క్రమబద్ధీకరణ రాయితీ పథకాన్ని మీర్పేట్ కార్పొరేషన్లో అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని కమీషనర్ ఆర్.జ్ఞానేశ్వర్ కోరారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం కార్పొరేషన్ కార్యాలయంలో రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసిన కమీషనర్ ఎల్ఆర్ఎస్ పథకం గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు 25 శాతం రాయితీకి సంబంధించిన ఎల్ఆర్ఎస్ పథకాన్ని ఉపయోగించుకునే విధంగా చూడాలని అన్నారు. దీని కోసం కార్పొరేషన్ కార్యాలయంలో సహాయక కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేశామని కమీషనర్ వెల్లడించారు.

సీనియర్ సిటిజన్స్ భవన నిర్మాణం చేపట్టాలని వినతి

కమిషనర్ అంజనేయులుకు వినతి పత్రం అందజేస్తున్న సీనియర్ సిటిజన్స్ ప్రతినిధులు

ఉప్పల్, మార్చి 3 ప్రభాతవార్త : హబ్సిగూడ జెఎస్ఎన్ కాలనీలో సీనియర్ సిటిజన్స్ భవనం మరో అంతస్తు నిర్మించాలని పలువురు సీనియర్ సిటజన్స్ సోమవారం ఉప్పల్ డిప్యూటి కమిషనర్ అంజనేయులును కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో హబ్సిగూడ రెసిడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం. ప్రదీప్కుమార్రెడ్డి,, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఠాకూర్ ఇందర్సింగ్, ప్రధాన కార్యదర్శి జి. కరుణాకర్రెడ్డి, గోపాల్రెడ్డి, భరత్ సింగ్, డికె.స్వామి, బుచ్చిరెడ్డి, మాధవరెడ్డి, కెవి రాజిరెడ్డి, రామకృష్ణారెడ్డి, సంజీవరెడ్డి తదితరులు మాట్లాడుతూ తమ అసోసియేషన్కు 347 మంది సభ్యులు ఉన్నారని, కమ్యూనిటి హాల్ సరిపోవడం లేదని వారు పేర్కొన్నారు. సీనియర్ సిటిజన్స్ ఇందులో అనేక వేడుకలు చేసుకుంటున్నారని, ఇందులో ఫిజియోదెరఫీ పరికరాలు వినియోగిస్తున్నారని తెలిపారు. రూ.3లక్షలకు పైగా బిల్లు ఇవ్వాల్సి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అసోసియేషన్ నేతలు పాల్గొన్నారు.

హోమియో కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్రెడ్డికి ఉత్తమ అవార్డు

ఉప్పల్, మార్చి 3 ప్రభాతవార్త : రామంతాపూర్లోని ప్రభుత్వ హోమియోపతి వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా.చారుబుడ్డి శ్రీనివాస్రెడ్డికి డాక్టర్ మహేందర్సింగ్ మెమోరియల్ జాతీయ ఉత్తమ అధ్యాపక అవార్డు అందుకున్నారు. ఈ మేరకు కొల్కత్తాలో జరిగిన కార్యక్రమంలో ఆయనకు అవార్డు ప్రధానం చేశారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో శ్రీనివాస్రెడ్డి మాట్లాడుతూ తనకు జాతీయ ఉత్తమ అధ్యాపక అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కాగా డా.శ్రీనివాస్రెడ్డి గత 34 ఏళ్లగా హోమియో వైద్య రంగానికి చేసిన సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు అందజేశారు.

రైతులకు సమస్యలు లేకుండా చూస్తాం : చైర్మన్

సమావేశంలో మాట్లాడుతున్న మధుసూధన్రెడ్డి

అబ్దుల్లాపూర్మెట్, మార్చి 3 ప్రభాతవార్త: రైతుల ప్రయోజనాలే తమకు ముఖ్యమని.... మామిడి సీజన్ లో రైతులకు సమస్యలు లేకుండా చూస్తామని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్రెడ్డి అన్నారు. మామిడి సీజన్కు సంబంధించి పాలకవర్గ సభ్యులు, ఆయా విభాగాల అధికారులతో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. మామిడి సీజన్లో ఎదుర్కొనే సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ... దేశంలోనే ఎగుమతులు, దిగుమతులు ఎక్కువగా బాట సింగారం మార్కెట్లోనే జరుగుతున్నాయని తెలిపారు. అధికారులు, రైతులు, పాలకవర్గంతో సమన్వయం చేసుకుని క్రయ, విక్రయాలలో ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. పాలకవర్గం ఒక కుటుంబంలా మెలుగుతూ సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. అధిక కమీషన్లు వసూలు చేస్తే సహించేది లేదని మారె ట్ లైసెన్సు రద్దుచేస్తామని హెచ్చరించారు. కార్య క్రమంలో సీఐలు అంజిరెడ్డి, గట్టుమల్లు, ఫైర్సీఐ యాదగిరి, వైస్చైర్మన్ భాస్కరాచారి, మార్కెట్ కమిటీ అధికారులు శ్రీనివాస్ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

వరద నీటి సమస్య పరిష్కారానికి కృషి

కాలనీవాసులతో మాట్లాడుతున్న రంగ నరసింహ గుప్త

ఎల్.బి.నగర్, మార్చి 3 ప్రభాతవార్త: చైతన్యపురి డివిజన్ లోని ప్రభాత్ నగర్ కాలనీ లో గంగా హాస్పిటల్ రోడ్ లో చాలా రోజుల నుండి వున్న వరద నీరు సమస్యను సుమారు రూ.20 లక్షల జిహెచ్ఎంసి నిధులు మంజూరు చేయించామని చైతన్యపురి డివిజన్ కార్పొరేటర్ రంగ నర్సింహా గుప్త పేర్కొన్నారు. సోమవారం పనులు ప్రారంభం కావడంతో వర్క్ ఇన్స్పెక్టర్ రత్న సాయి, కాలనీ వాసులతో కలసి పనులను కార్పొరేటర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రుద్రారపు శంకర్, వినోద్ యాదవ్, బీజేపీ అధ్యక్షులు నవీన్ యాదవ్, కులదీప్ , వెంకట రమణ, కాలనీ వాసులు రాజగోపాల్, నర్సింహా రావు, రవి కుమార్, సతీష్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

డివైడర్ను ఢీకొని ద్విచక్ర వాహనదారుడు మృతి

కుషాయిగూడ, మార్చి 3,ప్రభాతవార్త రోడ్డు డివైడర్ను ఢీకొని ద్విచక్ర వాహనదారుడు మృతిచెందిన సంఘటన కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు అయిన లింగారపు ఆనీనేజనేయులు గౌడ్, డ్రైవరు ,తన బైక్పై బోడుప్పల్ లోని తన ఇంటి